ANDHRA BHOOMI
SECUNDERABAD
Phone No. 74003

ఉదయం★ ★

Regd: A-394

ఆంధ్రభూమి

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

110131

సంపుటి: 1 సంచిక: 300 :: సికిందరాబాద్, 3-8-1961 గురువారం :: 4 పేజీలు: 7 నయాపైసలు

ఆంధ్రభూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 28-00
అర్ధ సంవత్సరానికి	రు 15-00	రు. 12-00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-25
నెలకు	రు 2-85	రు 2-25

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్యాజువల్ 99 అంగ వరకు		
కంటాక్టు	కాలం అం, 15	4-00
(100 అం, 12 నెలలు	,,	3-00
కంపెనీలు, టెండర్లు, కోర్టు నోటీసులు	,,	6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	,,	4-00

రాష్ట్రంలోని బట్టల మిల్లులకు అదనంగా 2 లక్షల మరకదుళ్లు

కేంద్ర ప్రభుత్వం ఆమోదించినట్లు విధానసభలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ప్రకటన

ఆక్ట్రాయ్ పన్ను బెడద

హైదరాబాదు, ఆగస్టు 2

ఆంధ్ర ప్రాంతం నుండి అవకాయ తెచ్చుకోవడమంటే భయంగా ఉంది. దాని మీద కూడా అక్ట్రాయ్ పన్ను విధిస్తున్నారు, అధికారులు అని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రస్తావించగా, కాంగ్రెస్ సభ్యురాలు శ్రీమతి అమ్మన్న రాజా లేచి హైదరాబాదులో పరిశుభ్రమైన నెయ్యి కూడా దొరకదు. అదికాస్తా ఇంటి మంచి తెచ్చుకుంటే దాని మీద అక్ట్రాయ్ పన్ను వేస్తున్నారు. పైగా ఈ అధికారులు స్త్రీలను అటకాయించి పెట్టి బేడా పోదా పేస్తున్నారని తెలిపారు.

తెలంగాణా ప్రాంతంలో టోల్‌గేట్ నిషేధం మీద మాట్లాడుతూ శ్రీ వావిలాల ప్రయాణీకులకు ఈ అక్ట్రాయ్ అధికారులు కలిగించే ఇబ్బందుల దృష్ట్యా ఈ పన్నును పూర్తిగా తీసెయ్యాలని కోరారు.

వర్తమాన సంవత్సరంలో చేనేత పరిశ్రమ అభివృద్ధికి రు. 57 లక్షలు

హైదరాబాదు ఆగస్టు 2

రాష్ట్ర వస్త్రపరిశ్రమలో కదుళ్ళ సంఖ్యను పెంచడానికి కేంద్రమంత్రి శ్రీ కె. సి. రెడ్డి అంగీకరించారని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య విధానసభలో నేడు శ్రీ కాశిరెడ్డికి తెలియజేశారు.

అనుబంధ పరిశ్రమలకు సమాధాన మిస్తూ కేంద్రమంత్రి శ్రీ కె. సి. రెడ్డితో తానిటీవలే చర్చలు జరిపానని 2 లక్షల వరకూ కదుళ్ళ సంఖ్యను పెంచడానికి ఆయన అంగీకరించారని ముఖ్యమంత్రి అన్నారు ఈ అంశంపై ప్రతిపాదనలను సమర్పించమని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. వర్తక రంగంలో ప్రస్తుతం వున్న మిల్లులలో కాని కొత్తగా స్థాపించనున్న మిల్లులలో కాని ఈ కదుళ్ళను పెంచడం జరుగుతుందన్నారు. గంతకలు మిలు నేతా మిల్లులలో కూడా కదుళ్ళ సంఖ్యను పెంచే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందని అన్నారు.

వ్యావసాయిక కార్మికులకు కనీస వేతనాలను నిర్ణయించే లక్ష్యంతో ఒక సంఘాన్ని కనీస వేతనాల చట్టం కింద నిబంధన ప్రకారం ప్రభుత్వం నియమించిందని 1959 నవంబర్‌లో ఆ సంఘం ఒక నివేదికను సమర్పించిందనీ ఆ సంఘం చేసిన సిఫార్సులను ప్రభుత్వం అంగీకరించిందనీ అందుకు సంబంధించిన ప్రకటన త్వరలోనే వెలువడుతుందని వ్యవసాయశాఖా మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి, శ్రీ మందాశాయులకు తెలియజేశారు.

రాష్ట్రంలోని చేనేత పరిశ్రమను అభివృద్ధి పరచే నిమిత్తం 1960 61 సంవత్సరానికి 59 పథకాలను అమలు చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించిందని లఘు పరిశ్రమల మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ శ్రీ కాశిరెడ్డికి తెలియజేశారు

రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని ప్రతిపాదించిన సహకార సంఘాల సంఘటిత బిలు తయారీలో వుందని రాష్ట్ర విధానసభలో ఆ బిల్లును త్వరలోనే ప్రవేశపెట్టడం జరుగుతుందనీ సహకారం, ధర్మాదాయశాఖలమంత్రి శ్రీ చందూలాల్ శ్రీ ఆర్ వేమయ్యకు తెలియజేశారు.

నార్లసంఘం సిఫార్సులు

నార్లసంఘం చేసిన సిఫార్సుల ప్రకారం సమాచారం, పౌరసంబంధాలశాఖను పునర్వ్యవస్థీకరించాలని ప్రభుత్వం నిర్ణయించిందనీ ప్రజాళికలు, సమాచారశాఖల మంత్రి శ్రీ పిడతలరంగారెడ్డి శ్రీ కాశిరెడ్డి ప్రశ్నకు సమాధానంగా విధాన సభలో ప్రకటించారు

కొత్త బస్సురూట్లు

భద్రాచలం ఏజన్సీ ప్రాంతంలో వున్న కూనవరం-చెర్ల; గొరిదేవిపేట - చెర్లల మధ్య కొత్త బస్సు రూటును ప్రవేశపెట్టాలన్న ప్రతిపాదనలను ఆ మార్గాలలో తగినంత ప్రయాణీకుల రద్దీ వుండడన్న కారణం వలన ఉపసంహరించుకోవడం జరిగిందని విద్య, రవాణా శాఖ మంత్రి శ్రీ ఎస్. బి పట్టాభి రామారావు శ్రీమతి వాణి రమణారావుకు తెలియజేశారు 1960 61 సంవత్సరంలో భద్రాచలం ఏజన్సీ ప్రాంతంలో మూడు కొత్త బస్సురూట్లను ప్రవేశపెట్టారనీ ప్రాంతీయ రవాణా సంస్థవారు ఈ మూడు రూట్ల పర్మిట్లను ఒకే వ్యక్తికి ఇచ్చారనీ అందుకు కారణం ఆ ప్రాంతంలో అనుభవం వున్న బస్సుల యజమాని అతడే కావడమనీ రవాణా మంత్రి అన్నారు. మరొక ప్రశ్నకు సమాధానంగా భద్రాచలం ఏజన్సీ ప్రాంతంలో పాడైపోయిన బస్సులేమీ నడవడం లేదని అన్నారు.

పోలీసు ఉద్యోగుల సస్పెన్షన్

లంచం పుచ్చుకున్నారు ప్రచార నిబంధనావళిని ఉల్లంఘించారు అన్న ఆరోపణలపైన కృష్ణాజిల్లాలో ఒక సబిన్‌స్పెక్టరినూ ఒక సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌నూ తాత్కాలికంగా ఉద్యోగం నుండి తొలగించారని ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య విధాన సభలో ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ బాపయ్య ప్రశ్నకు సమాధానంగా వెలడించారు పరిశ్రమలలో తనకున్న వాటా లన్నిటిని బ్లైండ్ ట్రస్టర్స్ సంస్థకు అమ్మివేయాలని ప్రభుత్వం అనుకోలేదని అటువంటి ప్రతిపాదన యేదీ లేదని శ్రీ కాశిరెడ్డికి ముఖ్యమంత్రి తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ గనులు ఖనిజాల చట్టం సంఘాన్ని ఇటీవలనే రాష్ట్ర ప్రభుత్వం పునర్వ్యవస్థీకరించిందని మరో ప్రశ్నకు సమాధానంగా శ్రీ సంజీవయ్య ప్రకటించారు.

ఢిల్లీ డ్రెయినేజిలలో నలుగురి మరణం

భారత రాజధానిలో 8 గంటల పాటు తెరపిలేని వర్షం

న్యూఢిల్లీ ఆగస్టు 2

భారత రాజధాని ఢిల్లీనగరంలో జలమయమై ఉన్న డ్రెయినేజిలలో పడి నేడు ముగురు పిల్లలతో సహా మొత్తం నలుగురు మునిగి పోయారు ఢిల్లీలో ఈ వర్షకాలంలో కెల్లా పెద వరం నేడు పడింది. వివిధచోటలలో ఇళు కూలి 9 మంది గాయపడ్డారు

డ్రెయినేజిలలో మునిగి చనిపోయిన వారిలో ఒకవ్యక్తి, ఇద్దరు పిలలు సఫర్‌జంగ్ విమానాశ్రయం సమీపంలో ఉన్న ఒక మాన్ హోల్"లో పడ్డారు. మరోబాలుడు మరో చోట డ్రెయినేజిలో పడ్డాడు.

తెలవారుజామున మూడు గంటల నుంచి ఉదయం 11 గంటల వరకు తెరపి లేకుండా వానపడ్డది. రైళ్ళు, విమానాలు ఇతర రవాణా సౌకర్యాలు, వార్తా వాహక సౌకర్యాలు స్తంభించి పోయినవి

మద్రాసు సభాపతి కృష్ణారావు మృతి

మద్రాసు, ఆగస్టు 3

మద్రాసు శాసనసభ సభాపతి డాక్టర్ యు. కృష్ణారావు గత రాత్రి 1-35 గంటలకు తమ నివాస గృహంలో మరణించారు. ఆయన వయసు 61. ఆయన గత కొంతకాలంగా కేన్సర్‌తో బాధపడుతూ ఉన్నారు.

సిరిల్ అదౌలాను కాంగో పార్లమెంటు మద్దతు

బ్రస్సెల్స్ ఆగస్టు 2

నూతన కాంగోలీ ప్రధానిగా సిరిల్ అదౌలాకు పార్లమెంటు ఉభయ సభలు నేడు అధికారాలను ధారాదత్తం చేసినట్టు లియోపాల్‌విల్ నుంచి కాంగోలీ వార్తా సంస్థ పంపిన ఒక వార్తనుబట్టి తెలిసినది.

శ్రీ ప్రగడ కోటయ్య ఆరోపణలు:

మంత్రి సమాధానానికి ఐదురోజుల గడువు

సభలో చర్చ జరిపించటానికి ప్రతిపక్షసభ్యుల యత్నం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 2

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ప్రగడ కోటయ్య తమపై చేసిన ఆరోపణలకు లఘు పరిశ్రమలమంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ సమాధాన మివ్వటానికి శాసన సభలో సభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు 7వ తేదీనాడు సమయం కేటాయించటానికి నేడు అంగీకరించారు.

మంత్రి 7వ తేదీవరకు సమయాన్ని వ్యవధానికి అంగీకరించటంతో పాటు సభాపతి మంత్రి చేసిన ప్రకటనపై సభలో చర్చకు అనుమతి నివ్వాలన్న విజ్ఞప్తిపై తమరూలింగ్‌ను కూడా 7వ తేదీనాడే ఇవ్వగలమని అన్నారు.

మంత్రి సమాధానంపై సభలో చర్చ లేవదీయటానికి జరిగిన ప్రయత్నాన్ని కాంగ్రెస్ సభ్యులు నేడు తీవ్రంగా ప్రతిఘటించారు.

నేడు ప్రశ్నోత్తరాల సమయం పూర్తి కాగానే సభాపతి శ్రీ కొండా లక్ష్మణ్‌ను తమ సమాధానం ఇవ్వవలసినదని కోరారు అప్పుడు శ్రీ లక్ష్మణ్ శ్రీ కోటయ్య సమర్పించిన పత్రాలను తమకు నేడే ఇచ్చారని వాటిని పరిశీలించటానికి అవకాశం కావాలని అన్నారు.

అంతకుముందు సభాపతి ఈ విభేదాలను పార్టీ క్రమశిక్షణకు విరుద్ధంగా సభలో లేవనెత్తటానికి బదులు కాంగ్రెస్ వాదులు అంతరంగికంగా పరిష్కరించుకోలేరా అని ప్రశ్నించారు. మన దేశంలో బ్రిటిష్ పద్ధతి ద్విపక్ష పార్లమెంటరీ. ప్రజాస్వామిక వ్యవస్థ, సాంప్రదాయాలు అమలులో ఉన్నాయని, ఇటువంటి సంఘటనలు జరుగుతున్నట్టయితే ఆ సాంప్రదాయాలను గౌరవించటంఎలాగో అర్థం కావటం లేదని అయన అన్నారు. ఇలా జరిగితే ప్రజాస్వామ్యం బలపడేదెలా పార్టీ ఈ విషయాలను పరిశీలించాలి అని సభాపతి అన్నారు అయినప్పటికీ ఆరోపణలు బహిరంగంగా జరిగాయి గనుక వాటికి సమాధానం ఇవ్వటానికి అనుమతి ఇవ్వగలమని అయన అన్నారు.

గౌరవించని సాంప్రదాయాలు

ప్రతిపక్షనాయకుడు శ్రీ పి సుందరయ్య: మనకు బ్రిటిష్ పద్ధతి ప్రజాస్వామ్య వ్యవస్థ ఉన్నప్పటికీ, ఆ సాంప్రదాయాలను ఎంతమాత్రం గౌరవించటం జరగటం లేదు బ్రిటన్‌లో ఒక మంత్రికి వ్యతిరేకంగా ఎవరేని పార్లమెంటు సభ్యుడు లేదా ఏదేని హైకోర్టు ఆరోపణలు చేసినప్పుడు ఆ మంత్రి వెంటనే రాజీనామా ఇచ్చి తన గౌరవాన్ని నిలబెట్టుకొన్న సందర్భాలు ఉన్నాయి. కాని ఇక్కడి ఆచారం మరో విధంగా ఉన్నది.

స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న సభాపతి ఈ సలహాను పార్టీ సమావేశంలో ఇవ్వవలసినది

శ్రీ కె. వికె. కృష్ణమాచారి (కాం): మంత్రి సమాధానంపై చర్చ జరపడం అనవసరం అనుచితం.

శ్రీ కొండా లక్ష్మణ్: నిబంధనల ప్రకారం నాపై చేసిన ఆరోపణలకు సమాధానం ఇచ్చే హక్కునాకున్నది. ఇక దానిపై చర్చకుఅనుమతించటం అన్నది సభాపతి ఇష్టం. నిబంధనల ప్రకారం దీన్ని గురించి మరోనిర్దిష్ట ప్రతిపాదనపై తప్ప చర్చకు అనుమతించటానికి వీలులేదు.

సభాపతి. 233 వ నిబంధన ప్రకారం ఒక సభ్యుడు కాని, మంత్రికాని సభాపతి అనుమతితో సభముందు సమస్యేది లేవనప్పటికి వ్యక్తిగత వివరణ చేయవచ్చు. కాని దానిపై చర్చకు అవకాశం లేదు. గవర్నర్ ప్రసంగంపై చర్చలో ఏ విషయాన్ని గురించైనా ప్రస్తావించవచ్చు. ఆ చర్చ సందర్భంలో సభ్యుడు ఈ ఆరోపణలు చేశాడు. మంత్రికి సమాధానం ఇవ్వటానికి అనుమతి నివ్వాలా వద్దా అనే ప్రశ్నే లేదు. ఆయన సమాధానంపై మళ్ళీ సభ్యుని వివరణకు అవకాశం ఇవ్వాలా, చర్చకు అవకాశం ఉన్నదా అనేదే ప్రశ్న.

శ్రీ కలూరు సుబ్బారావు (కాంగ్రెస్ పార్టీ ప్రధాన విప్): చర్చకు అవకాశం లేదండి.

ప్రధానమైన విషయం

శ్రీ సుందరయ్య: ఒక సభ్యుడు మంత్రిపై ఆరోపణలు చేసి లిఖిత రుజువును గురించి ప్రస్తావించి సమిష్టి బాధ్యత సూత్రం ప్రకారం

(మిగతా 8 వ పేజీలో)

లావోస్ సమావేశంలో ప్రతిష్టంభన నివారణకు మాక్డొనాల్డ్ ప్రయత్నం

జెనీవా, ఆగస్టు 2

జెనీవా అంతర్జాతీయ లావోస్ సమావేశంలో ఏర్పడ్డ ప్రతిష్టంభనను తొలగించటానికి సోవియట్ ప్రతినిధితో వ్యక్తిగతంగా చర్చలు జరపటానికి తనకు అనుమతినివ్వాలని బ్రిటిష్ ప్రతినిధి మాల్కోమ్ మాక్డొనాల్డ్ నేడు 14 రాజ్యాల సభను కోరారు.

తమ సంప్రదింపుల ఫలితాన్ని సహాధ్యక్షులు రేపునకు నివేదించాలని అంగీకరించటం జరిగినది.

లావోస్‌లోకి విదేశీ సేనలను ప్రవేశపెట్టరాదని, లావోస్ భూభాగంపై సైనిక స్థావరాలను నెలకొల్పటం కాని, లావోస్ ప్రాంతాన్ని సైనిక కార్యకలాపాలకు వినియోగించటం కాని చేయరాదని ఈ రెండు అంశాలపై అంగీకారం కుదరక ఈ ప్రతిష్టంభన ఏర్పడినది.

భారత ప్రతినిధి విమర్శ

ఈ సమస్యలపై చర్చను "సమయంలేని" ఈ సమయంలో వాయిదా వేసినందుకు భారత ప్రతినిధి శ్రీ ఆర్డర్‌లాల్ విమర్శించారు. దీనిపై ఎంతనే అంగీకారం సులభంగా కుదిరి ఉండేదని ఆయన అన్నారు. అనేక ముఖ్య సమస్యలపై నిర్ణయాలను సమావేశం ఎప్పటికప్పుడు వాయిదాలు వేస్తూ ఉన్నదని ఆయన అన్నారు.

ఇటలీ ప్రధాని మాస్కో రాక

మాస్కో, ఆగస్టు 2

ఇటలీ ప్రధాని అమింటర్ ఫన్‌ఫనీ తమ విదేశాంగ మంత్రి అంటోనియో సెగ్నితో కలిసి సోవియట్ నాయకులతో అంతర్జాతీయ సమస్యలపై చర్చలకుగాను నేడిక్కడికి వచ్చారు.

తోలుగేటుపన్ను రద్దు

బిల్లుకు శాసనసభ ఆమోదం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 2

తెలంగాణాలో టోలుగేటు పన్ను రద్దు చేస్తూన్న బిల్లును రాష్ట్ర శాసనసభ నేడు ఆమోదించింది.

ఈ బిల్లును ప్రతిపాదిస్తూ రాష్ట్ర స్థానిక పరిపాలన శాఖా మంత్రి శ్రీ యం. నరసింగరావు యిలా అన్నారు. "తెలంగాణా ప్రాంతీయ సంఘం నివేదించిన ప్రకారం, హైదరాబాద్ నగర పాలక సంఘచట్టాన్ని, జిల్లా పురపాలక సంఘాల చట్టాన్నీ సవరించ వలసి యున్నది అయితే తెలంగాణా, ఆంధ్ర పురపాలక సంఘాల చట్టాల ఏకీకరణం అలా వుండగానే ఈ సవరణ ముందు జరగవలసి వున్నది."

టోలుగేటు పన్నురద్దు దృష్ట్యా నగరపాలక సంఘానికీ, పురపాలక సంఘాలకూ నష్ట పరిహారాన్ని కూడా ఈ బిలు కల్పిస్తున్నదనీ, నష్టపరిహారం అందనా వేసే విషయంలో ఈ సంఘాలకు గత 3 సంవత్సరాలలో సగటు ఆదాయం లెక్కకు తీసుకోవటం జరుగుతుందనీ. యిందుకు గాను వర్తమాన సంవత్సరపు రాష్ట్ర బడెట్‌లో తగిన అవకాశం కల్పించటం తధ్యం అనీ శ్రీ నరసింగరావు వివరించారు.

నవరణమీద ప్రసంగిస్తూ స్వతంత్రపక్షనాయకుడు శ్రీ పి. రాజగోపాల్ నాయుడు నగరానికి వచ్చేప్రజలకు బాలాయిబ్బందులు కలుగుతున్న కారణంగా దీనితోపాటు అక్ట్రాయ్ పన్నును గూడా రద్దు చేయాలని కోరారు

బిల్లును బలపరుస్తూ కమ్యూనిస్ట్ సభ్యుడు శ్రీ బి ఎలారెడి అక్ట్రాయ్ పన్నువిధింపును వ్యతిరేకించారు.

బిల్లుపై చర్చకు సమధానమిస్తూ శ్రీ నరసింగరావు నగరంలో జంతువులపైనా, వాహనాలపైనా పన్ను విధింపు మామూలుగానే కొనసాగుతుందని వ్యక్తీకరించారు.

అక్ట్రాయ్ పన్ను రద్దు ప్రభుత్వోద్దేశ్యం

అనేక నివేదనల కారణంగా అక్ట్రాయ్ పన్ను రద్దు చేయాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి గూడా వున్నట్టు శ్రీ నరసింగరావు తెలియజేశారు. పురపాలక సంఘాలు స్వయం నిరాయక మండలులయిన కారణంగా ఈ పన్ను విధింపు మానుకోవాలని ప్రభుత్వం సలహా యివ్వజాలదనీ, కాని రెండు ప్రాంతాల పురపాలక సంఘ చట్టాల ఏకీకరణ దృష్ట్యా ఈ పన్ను పథకాలు రద్దు చేయమని ప్రభుత్వం కోరగలదనీ తెలియజేశారు. అయితే ఈ పన్ను రద్దు చేసిన కారణంగా ఏర్పడే ఆర్థిక నష్టాన్ని భర్తీ చేసే మార్గాలను ప్రాంతీయ మండలి ఆలోచిస్తున్నదనీ అందుకై ఒక ఉప సంఘం నియామకం జరిగిందనీ మంత్రి వివరించారు.

బిల్లు శాసన సభలో ఆమోదింపబడి శాసన పరిషత్ ఆమోదానికై పంపటం జరిగింది.

రెండు బిల్లులకు శాసనసభ ఆమోదం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఆగస్టు 2

ఆంధ్రప్రదేశ్ (తెలంగాణా ప్రాంతం) కౌలుదారీ, వ్యవసాయిక భూముల (చెల్లుబడి) చట్టం 1961 తెలంగాణా ప్రాంతీయ మండలి సమర్పించిన విధంగా రాష్ట్ర శాసన సభ నేడు ఆమోదించింది

ఈ బిల్లును ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి సభలో ప్రతిపాదించారు.

స్వతంత్ర సభ్యులు శ్రీ పి. రాజగోపాల నాయుడు ఒక సవరణ ప్రతిపాదిస్తూ బిల్లులో సహకార వ్యవసాయాన్ని వివరించే అధ్యాయాన్ని తొలగించాలనీ, అందుకు ముఖ్య కారణం 3 డింట 2 వంతుల ప్రజ మాత్రమే ఈ పద్ధతి వ్యవసాయానికి తమంతట తాముగా సిద్ధ పడటం వల్ల మిగిలిన 1 వంతు వారి మీద ఈ విధానం బలవంతంగా రుదినట్లు అగుపించటమేనని వివరించారు

జాయింట్ సెలక్ట్ కమిటి ముందున్న సమగ్ర కౌలుదారీ బిల్లు ఆమోదించటం జరగగానే ప్రస్తుతపు బిలు ఉపసంహరింప బడినట్లవు తుందిగా బటి బిల్లు ఆమోదింప దగనదే అని కమ్యూనిష్టు సభ్యుడు శ్రీ కె. యల్ నరసింహారావు అన్నారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ యస్. కె. వి. ప్రసాద్, స్వతంత్ర సభ్యుడు

(మిగతా 3 వ పేజీలో)

న్యూయార్కు పత్తి

న్యూయార్కు, ఆగస్టు 2

ప్రారంభ ధర	34 64
ముగింపు దర	34.57

ఆరోగ్య ప్రార్థనలకు రాష్ట్రపతి కృతజ్ఞత

శాసనసభలో సభాపతి పఠనం

హైదరాబాదు ఆగస్టు 2

ఆంధ్రప్రదేశ్ శాసనసభ తమ ఆరోగ్యాన్ని కోరుతూ ప్రార్థనలు జరిపినందుకు రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ కృతజ్ఞతలు తెలుపుతున్నారని అక్కాలిక రాష్ట్రపతి వ్రాసిన జాబును సభాపతి శ్రీ ఎ. కాళేశ్వరరావు నేడు సభలో వినిపించారు

తెలంగాణా ప్రాంతీయునికి ప్రణాళికా శాఖ బదిలీ

ముఖ్యమంత్రి యోచిస్తున్నటు వార్త

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 2

ఉప ముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి "ఒత్తిడి కారణంగా ప్రణాళికా శాఖను ప్రస్తుత మంత్రి నుంచి తెలంగాణా ప్రాంతానికి చెందిన మంత్రికి బదిలీ చేయాలనీ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య ఆలోచిస్తున్నారు.

ముఖ్యమైన శాఖలన్నీ అంధ్ర మంత్రుల అధీనంలోనే ఉన్నాయని శ్రీ రంగారెడ్డి ఇటీవల ఫిర్యాదు చేసి ఉన్నారు.

రెండు నెలల క్రితం హోం శాఖను తెలంగాణా ప్రాంతీయుడన శ్రీ ఎం. నరసింగరావు నుంచి ముఖ్యమంత్రి తమ వరం చేసిన తర్వాత శ్రీ రంగారెడ్డి ఈ విషయంపై పటుడల సహించినట్లు లాబీ వర్గాలలో అనుకొంటున్నారు.

సాధారణ ఎన్నికలు ఇంకా అయిదారు నెలల దూరమైనాలని ప్రస్తుత కరణంలో మంత్రివర శాఖలలో మార్పులు గురించి ఆలోచించటం కూడా అశ్చర్యాన్ని కలిగించినది. కొత్తగా వ్యవస్థ పెట్టిన పరిపాలనా కేంద్రీకరణ కార్యక్రమంతోపాటు శ్రీ రంగారెడ్డి ప్రణాళికా శాఖను కూడా రెండేళ్ళుగా సమర్థవంతంగా నిర్వహిస్తూ ఉన్నారు.

శ్రీ పి. రంగారెడ్డి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి గారల శాఖలను పరస్పరం బదిలీ చేయాలని ముఖ్యమంత్రి యోచిస్తున్నట్టు చెబుతున్నారు.

శ్రీ రామచంద్రారెడ్డి ఇప్పుడు వ్యవసాయ, అటవీ కార్మిక శాఖలను నిర్వహిస్తున్నారు

అయితే ఈ బదిలీ మంత్రులిద రికీ కూడా అయిష్టంగానే ఉన్నదట.

ఈ విషయంలో తుదినిర్ణయమేమీ గైకొనలేదని శ్రీ సంజీవయ్యకు సన్నిహితమైన ఒక వర్గంద్వారా తెలిసినది.

పెద్ద మనుషులు ఒప్పందం ప్రకారం ఐదు ప్రధానమైన శాఖలు అంటే సాధారణ పరిపాలన హోం పరిశ్రమలు రెవిన్యూ ప్రణాళిక శాఖలలో నుంచి ఏవేని రెండు తెలంగాణా ప్రాంతం వారికి కేటాయించాలి ఇప్పుడు రెవిన్యూ ఒకటి శ్రీ రంగారెడి నిర్వహిస్తున్నారు సాధారణ పరిపాలన, హోం, పరిశ్రమల శాఖలు ముఖ్యమంత్రి స్వయంగా నిర్వహిస్తున్నారు

యదాద్రికు ఉపరాష్ట్రపతిరాక

మద్రాసు ఆగస్టు 2

ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణయీ మధ్యాహ్నం గం॥ 11-40లకు విమాన శాఖవారి 'పుష్పక' విమానంలో యిక్కడకు చేరారు సాయంత్రం మద్రాసు విశ్వకళాపరిషత్తు శతవార్షికోత్సవ చిహ్నంగా నిర్మించిన భవనాలకు ప్రారంభోత్సవం చేసి, రేపు ప్రత్యేక విమానంలో గన్నవరం జేరుకుంటారు. అక్కడ నుంచి బందరువెళ్ళి జాతీయ కళాశాల స్వర్ణోత్సవాలలో పాల్గొంటారు

బీహార్‌లో కలరా

15 మందలవైగా మృతి

పాట్నా, ఆగస్టు 2

గత మే మాసాంతంనుంచీ బీహారులో 4,111 మందికి కలరా సోకి 1367 మంది చనిపోయినట్లు అధికార ప్రకటనవల్ల తెలుస్తున్నది.

ఈ నారంలో 5 5 5 మందికి ఈ వ్యాధి సోకి 201 మంది మరణించారు.

ఉమ్మడిమార్కెట్‌పై పరిశీలనకు కామన్వెల్త్ ప్రధానులసమావేశం

అవసరమైతే ఏర్పాటు చేయగలమని మాక్మిలన్ హామీ

లండన్, ఆగస్టు 2

కామన్వెల్త్ రాజ్యాలు కోరిన పక్షంలో ఉమ్మడిమార్కెట్ సమస్యపై చర్చజరపటానికి గాను కామన్వెల్త్ ప్రధానుల లేదా ఇతర మంత్రుల సమావేశాన్ని ఏర్పాటు చేయటానికి బ్రిటన్ సిద్ధమేనని ప్రధాని హెరాల్డ్ మాక్మిలన్ నేడు అన్నారు.

బ్రిటిష్ పార్లమెంటులో మాటాడుతున్న మాక్మిలన్ కామన్స్‌సభ అమోదం లభిస్తేనే బ్రిటన్ ఉమ్మడిమార్కెట్‌లో చేరుతుందన్నారు.

"ప్రతిష్టాయిలోను, ప్రతి దశలోను మేము కామన్వెల్తు దేశాలన్నింటితో సంప్రదిస్తాము అని అయన అన్నారు.

పోషకులకు ముఖ్య గమనిక

హిందుస్తాన్ ఎంబాసడర్

కార్లకై వెంటనే మీ ఆర్డర్లను బుక్ చేసుకోండి

: అనుమతి పొందిన డీలర్లు :

డిఫయన్సు ఆటోమొబైల్సు

49 మహాత్మాగాంధీరోడ్, సికిందరాబాద్, ఫోన్ - 72233

అమ్మకం తర్వాత మా ఆధునిక వర్క్‌షాపులో శిక్షణ పొందిన మెకానిక్లతో మీకు మేలైన సర్వీసును అందజేయడానికి సర్వదా మేము సంసిద్ధులై ఉంటాము.

పంచాంగం
గురువారం
3 ఆగస్టు, 1961

శ్రీ శ్లవ సంవత్సర ఆషాఢ మాసము అష్టమి తెల్లవారు జామున 3.39 వరకు తరువాత ఉదయం 9.39 వరకు, శేష వర్జ్యం ఉదయం 7-17 వరకు. దుర్ముహూర్తం రాత్రి 7-21 మొదలు 8-58 వరకు.

వ్యాపారములకు:- వెండి బంగారాలు మంచి వస్తువు కొనుట, నూనె దినుసులు కొనుట, నమ్మకము, పెట్టి దిమతులు నిలకడ. కార్యాలు అవకాశ నిలకడ.

రైతులకు:- వారులకు, పశువులు, కొనుగోలు కొనుటకు, మంచిది

మంచి చెడ్డలు:- వ్యయాలకు, విజాత పరిష్కారాలకు, ఉద్యోగ చేయుటకు, యంత్రములు, వాహనములు జాగ్రత్తపరుచుట, మంచిది కాదు కలహములు, గాయములకు మాతవలున్నవి

అదృష్ట సంఖ్యలు:- 3 6.9

ఆంధ్ర భూమి

గురువారం ఆగస్టు 3, 1961

శాసనాల తయారీ

శ్రేయోరాజ్యంలో అనేక విషయాలపై శాసనాలు అని కార్యం అని రాష్ట్ర గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ వెల్లడించిన అభిప్రాయంతో పూర్తిగా ఏకీభవించడం కష్టం. శ్రేయోరాజ్య స్థాపన శాసనాలే సాధనలు అని తే ఆ శాసనాలను పాటించేవారు, పాలించే వారు సమర్థులై వుండటమే నాక నీతి. నిజాయితీగల వారై వుండాలి. శాసనాలను మానవత్వంతో రూపొందించితే, శాసన ఉద్దేశ్యం ఎన్నటికీ సిద్ధించదు. సమాజ లక్ష్యం గాని, ప్రభుత్వ లక్ష్యంగాని పరిస్థితులనుబట్టి మారుతూ వుంటాయి. భారత ప్రభుత్వ లక్ష్యం, ప్రజల గమ్య స్థానం శ్రేయోరాజ్యం. పరిస్థితుల్లో వచ్చే మార్పులవల్ల ఈ లక్ష్యం మార్పు చెందుతుందా? ఆ లక్ష్యాన్ని చేరడానికి అనుసరించే మార్గాల్లో మార్పు. పరిస్థితులు మారుతూ వున్నందువల్ల అవసరం కావచ్చును. మార్గాల్లో మార్పును శాసనాలద్వారానే సాధించగలం అని అనుకుంటే అది పొలకుల అసమర్థతకు కాకపోయినా, నిస్సహాయ స్థితికి నిదర్శనం, మార్పుకు ప్రజల విముఖతకు నిదర్శనం కావచ్చును.

శ్రేయోరాజ్య స్థాపనవల్ల లాభించేవారు అత్యధిక సంఖ్యాకులు. కనుక శాసనాలకు ప్రతిమటున అల్ప సంఖ్యాకులనుంచే వుండాలి. అధిక సంఖ్యాకుల ప్రయోజనం కొరకు అల్పసంఖ్యాకులను అణచు చేయడానికి ప్రభుత్వం ఇన్ని శాసనాలను చేస్తున్నది. అయితే క్రిందటి పది పదిహేను సంవత్సరాల్లో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల శాసన నిర్మాణ తీరు చూస్తే ప్రభుత్వ చర్యలను నిధానాలను "న్యాయ స్థానాలకు సమ్మతమయ్యేటట్లు చేయడమే శాసనాల లక్ష్యంగా కన్పిస్తున్నది. శాసనాల ప్రకారం పరిపాలనను కొనసాగించడానికి బదులు, ప్రభుత్వాల పరిపాలన పద్ధతులకు అనుగుణంగా శాసనాలను తయారు చేయుటం జరుగుతున్నది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించిన "లా కమిషన్" నిర్వర్తింపవలసిన బాధ్యతలు అధికమైనవే గాక, గురుతరమైనవికూడా. రాష్ట్ర శాసనాలన్నింటినీ పరిశీలించి ఆ శాసనాలపై న్యాయ స్థానాలిచ్చిన తీర్పులను పరిశీలించి, వివిధ శాసనాల్లో రాజ్యాంగ విరుద్ధమైన నిబంధనలను గమనించి, శాసన సంస్కరణ విధానాలను "లా కమిషన్" సూచించవలసి వుంటుంది. ప్రస్తుతం అమలులోవున్న శాసనాలు లోపాలుతో నిండివుండడానికి శాసన సభలకంటే ప్రభుత్వాల అస్పష్ట ఆలోచనలు, సందిగ్ధ విధానాలు కారణం. "లా కమిషన్" కార్యక్రమానికి ప్రారంభోత్సవం చేసిన గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ అనేక శాసనాలను తయారు చేసుకుంటుండువల్ల న్యాయ శాస్త్ర ప్రవీణులు, శాసనకర్తల కమీషన్ ఈ శాసనాలను న్యాయ స్థానాలు తీర్పుల దృష్ట్యా పరిశీలించడం అవసరం అన్నారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు న్యాయ శాఖలు తాటి బాధ్యతలను తృప్తికరంగా నిర్వర్తించడం లేదేమో అన్న అనుమానం కలుగుచున్నది. మన రాజ్యాంగ శాసనాన్నే అనేక పర్యాయములు సవరించుకోవలసిన అవసరం ఏర్పడిందంటే శాసనాలను రూపొందిస్తున్న వారికి రాజ్యాంగ శాసన పరిచయమే లేదని చెప్పవలసి వుంటుంది.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడి అయిదు సంవత్సరాలు అయినప్పటికీ ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల శాసనాలు సమన్వయం కాలేదు. ఒకే ప్రభుత్వం, ఒకే రాష్ట్రంలో ఒకే విషయంమీద రెండు శాసనాలను అమలు చేయడం అసందర్భంగా కన్పిస్తుంది. రెండు ప్రాంతాల శాసనాల క్రోడీకరణకు ముందు వ్యయప్రయాస జరగవలసి వుంటుంది. కమీషన్ సభ్యులకు స్వాగతం చెప్తూ న్యాయ శాఖా మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ విషయాన్ని వ్యక్తీకరించారు. కమీషను ముందు ఈ సమస్యను పరిష్కరించడం అవసరం. ప్రతిభావంతుడు, అనుభవజ్ఞుడు అయిన న్యాయ శాస్త్ర ప్రవీణుడు శ్రీ ప్రత్తిపాటి సత్యనారాయణ అధ్యక్షతను ఏర్పడిన 'లా కమిషన్' వున్న శాసనాలను లోపరహితం చేయడంతోపాటు, మున్ముందు శాసనాలు లోపరహితంగా తయారు కావడానికి దోహదం చేయగల ప్రతిపాదనలనుకూడా చేయగలరని ఆశిస్తున్నాము.

నిజాం షుగర్ ఫ్యాక్టరీ
ట్రాక్టర్ల మరమ్మతు
రు 6 లక్షల 19 వేలయిందని
ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాదు, ఆగస్టు 2

స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ రాజనాథ్ రాయుడు శ్రీ కృష్ణ దేవరాయ శాసన సభలో ముఖ్యమంత్రి సమాధానమిస్తూ నిజాం షుగర్ ఫ్యాక్టరీకి గల 48 ట్రాక్టర్లలో 20 ట్రాక్టర్ల మరమత్తుకు గత 2 సంవత్సరాలలో రు. 6 లక్షల 19 వేలు ఖర్చయిందనీ, ట్రాక్టర్లు, బిలువ బుల్ డోజర్లతో సహా అజా 80 వేలనుండి రెండు స్పర లక్షలనీ, ఉత్తి ట్రాక్టర్ 1 లక్షనుండి అజా 30 వేలనీ అన్నారు ఈ మధ్యనే మరమ్మతయిన ట్రాక్టర్లేవీ పర్యవేక్షణలో పనిచేస్తున్నాయి కోర బడలేదనీ ముఖ్యమంత్రి వివరించారు.

కెన్యాటా విడుదలకు

లండన్, ఆగస్టు 1

స్వతంత్ర కెన్యా నాయకత్వ బాధ్యతలను వహించగల ఏకైక వ్యక్తి అని కెన్యా ఆఫ్రికన్ జాతీయవాదులలో అధిక సంఖ్యాకులు భావించే శ్రీ జోమో కెన్యాటాను నిడుదల చేయమన్నట్లు బ్రిటన్ నేడు అధికారికంగా ప్రకటించనుంది.

స్వర్ణోత్సవం చేసుకొంటున్న
జాతీయ కళాశాల
శ్రీ దర్భా శివరామకృష్ణయ్య

భారతజాతి పారతంత్ర్యంలో మగ్గుతూ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను వాంఛిస్తూ, శాంతి పోరాటానికి అంకురార్పణ జరిగిన రోజులలో జాతీయ వికాసానికి సర్వతోముఖాభ్యుదయ యత్నం అవసరమని భావించిన ప్రముఖులు కొందరు మచిలీపట్టణంలో నెలకొల్పిన జాతీయ కళాశాల ఈనాడు స్వర్ణోత్సవం జరుపుకుంటున్నది. ఈసందర్భంలో ఆ సంస్థ ప్రభవ, ప్రాభవాలను తెలిపే వ్యాసం ఈ దిగువ ప్రచురిస్తున్నాము.

(సం. ఆంధ్ర భూమి)

అవి స్వాతంత్ర్యమర్థించు రోజులు. పరదాస్య శృంఖలాలను పారద్రోలుటకు జనులకు వాంఛలు పొడముచున్నవి. అప్పటి విద్య స్వతంత్రులై జనులు తమ కాళ్ళపై తాము నిలబడునటిదిగాదు. అప్పటికి పూర్వమున నున్న వృత్తి విద్యలు నశించినవి. మరలవాని నుద్ధరింప వలయునని జాతీయ నాయకులు తలచిరి. అప్పుడు స్వరాజ్య సంపాదనకై పాటుపడుచున్న కాంగ్రెసు సంస్థకు కూడ నీతలంపేకల్గినది. కలకత్తా మున్నగు పోట్లు నేర్పరుచబడిన సభలలో కాంగ్రెసువారు 1907 వ సంవత్సరమునే స్వజాతివారిలో వృద్ధి కనువగు విద్యాసంస్థను నాపింప వలయునని తీర్మానము చేసికొనిరి.

బందరులోని జాతీయ నాయకులు ఆ సంస్థను తమ పట్టణంలోనే నాపించాలని శ్రీ పేడించి హనుమంతరావు పంతులు అధ్యక్షతను ఒకసభచేశారు ఆ సభలో ఆంధ్రజాతీయ కళాశాల నెలకొల్పాలని తీర్మానించారు. అధ్యక్షవక్తమున నట్టిభాగ్యము ఆంధ్రులకే దక్కినది. దానిని నెలకొల్పుటకు, నడపుటకు చాల విరాళములు ప్రజలు వ్యయించడంగా సమర్పించారు.

ఆ సంస్థకు తగిన స్థలం సంపాదించి, భవనాలను నిర్మించి దానికి కార్యదర్శిగా పనిచేసిన వారు శ్రీ కోపల్లి హనుమంతరావు పంతులు, మనదివ్యవసాయకదేశం. ఈదేశంలో వృత్తి విద్యలుండుట మంచిదని, మతబోధలు, దైవప్రార్థనలు ప్రవేశపెట్టి విద్యార్థుల నడవడి సరిదిద్దవచ్చునని యు వారు తలపోశారు. స్వరయుక్తముగ వేదము చెప్పించుచుట. చరిత్ర, భూగోళ శాస్త్రము, విజాన శాస్త్రముల బోధించుట, ఒక వైపు కర్మాగారములలో పని నేర్పుట మున్నగువానిచే మన మన్నవనకును, మాస్త్రమునకు పని కల్పించుట యత్తను విద్యయని వారి తలంపు. ఈ కళాశాల పూర్వకాలపు గురుకులమువలె నున్నది. దానికి జన సమ్మర్థము లేని యానలముగూడ సహాయముచేసినది. ఇంతేగాక ఇవట చిత్రలేఖనాదిలలితకళలు అంధ్రము మున్నగు భాషలుగూడ నేర్పబడును.

ఈ ఆశయాలతో హనుమంతరావు పంతులు ఆహార్యులు ఆంధ్రజాతీయ కళాశాలలోనే మునిగారు ఈయన కళాశాలాధ్యక్షులుగాకూడ పనిచేశారు 1922 వ సంవత్సరములో నీ మహానీయుడున్నర్గసుడుకావడంతో సంస్థకు తీరని కొరత కలిగింది తరువాత శ్రీ ఏటాభిటీరామయ్య కార్యదర్శిగా పనిచేసి చాలావిరాళాలు సంపాదించి సంస్థను పునరుద్ధరించారు తరువాత పదిహేను సంవత్సరముల వరకూ ఈ సంస్థలో చిత్రలేఖన, సంగీతాదిలలితకళలు, కర్మాగార పరిశ్రమలు తదాపి నేత మున్నగు చేతివనులు నేర్పేవారు. ఇవటి విద్యార్థులచే గీయబడిన చిత్రములు, చేయబడిన తివాసీలు దూరదేశాలలో ప్రైతం మెప్పుగడించుకొన్నాయి

తరువాత శ్రీమతిరుపుల గుదిమెళ్ల వరదాబాయ్యలవారు ఈ సంస్థను విద్యాణ స్థితినుండి మెల్కొలిపి హిందీ సంస్కృతాది ప్రాచ్య భాషల కళాశాలగా మార్చారు. ఇంతలో 1947 వ సంవత్సరమున భారతదేశ దాస్యశృంఖలాలు పటాపంచలయాయి.

అది గమనించి 1949 వ సంవత్సరమున అంగకళాశాలగా దీని మార్చిరి. స్వాతంత్ర్యానంతరము జాతీయ నాయకులు జాతిహితమునకై బోధించ జేయు వృత్తి విద్యయు జాతియ విద్యయే. ఏది జాతికిమేలు వేకూర్చదో యటిది పదలి వేయబడుచు క్రొత్త రక్షాయనాది విజ్ఞాన శాస్త్రములందు హిందూదేశము తక్కిన దేశములతో తులతూగవలయు నని నాయకుల తలంపు. పూర్వమొకప్పుడు ఇది అన్యదేశములకంటే వాగరికత వహించినది. విప్లవ రహితముగా వట్టి ప్రాచీన నాగరికతను దేశమునకు సంపాదింప నర్హమగు విద్యా విధానము మన హిందూదేశమున బోధింపవలయును అభివిద్య సంస్కృతాది ప్రాచీన భాషల ప్రధానముగ చేసికొని ఈ కళాశాలయందు బోధించునట్లు శ్రీ ఆచార్యుల వారు గావించిరి. "ఇండస్ట్రియల్ స్కూలు" అన్నపేరుతో కర్మాగారమున కొన్ని తరగతులవారికి పరిశ్రమలు నేర్పబడు చున్నవి శ్రీ వరదాచార్యులవారు తామే కళాశాలాధ్యక్షులుగా పరిపాలక వర్గ సంఘములకు కార్యదర్శులుగా నుండి కళాసేవనముగా నున్న యీ సంస్థకు నూతన శోభకళ నిచ్చి యుద్ధరించిరి. ఆంధ్ర విశ్వవిద్యాలయమునకు అనుబంధములుగా నున్న కళాశాలలలో నిదియొక్క జాతీయాదర్శములుగల యుత్తమ కళాశాలయనుట యతిశయోక్తిగాదు తక్కిన వానియందు వలె నిచట డాంబికాటోపములేవు. ఇది యింకను ప్రజల ప్రేమను చూరగొని వర్ధిలుటకు తగిన పరిస్థితులు వచ్చినవి. హైందవ నాగరికతాలంపటులును నాంగ్లభాషా పండితులును విద్యార్థి పత్రులులును స్వతఃదయార్ద్ర హృదయులగు మొదలి శివకామయ్యగారు కళాశాలాధ్యక్షులగుట, కళాశాలా పాలక వర్గమువారు నూతన భవనములను నిర్మించి విజ్ఞాన శాస్త్రశాలలనభివృద్ధి చేయుట, ఉత్తమాదర్శములు గలవారును సమర్థులునగు మహాధ్యాయులుంటుట బంగారునకు తాలి యిచ్చినటు ఈ జాతీయ కళాశాలను మిక్కిలి యభివృద్ధిలోనికి దెచ్చును

దేశములో నెవ్వటను జాతీయ భావములేక అది యందకారములో మున్నపుడు కోవెలభాగుండు దయించినాడు. జాతీయ కళాశాల యంకురించినది. గాంధీ మహాత్ముడు, అనిబిసెంటు, వరోజినీనాయుడు మున్నగు వారిచే మెప్పులనందినది. శ్రీ పట్టాభి సీతారామయ్యగారు, కృష్ణారావు పంతులుగారు మున్నగువారిచే పోషింపబడి శ్రీ వరందుల పరిపాలనమున వృద్ధించి మహాసనల దేశములనలుమూలలచిమ్మినది ఇంకముందు కళాశాలపాలకుల యధ్యక్షుల పరిపాలనమున సఫలములనీమ పనుటలో వింతయేమి?

ఇట్టి జాతీయ కళాశాలపై ప్రజలు అదరాభిమానముల చూపుట వారి కర్తవ్యం. నాడే ఆంధ్రదేశము తన బాధ్యతను గుర్తించినదగును.

జాతీయ విద్యాసంస్థల డిగ్రీలు

:(ఆ):

మరో సంవత్సరంపాటు పరిగణన

న్యూఢిల్లీ, ఆగస్టు 2

కేంద్ర ప్రభుత్వంలో ఉద్యోగాలిచ్చేందుకుగాను, కొన్ని జాతీయ విద్యాసంస్థలు బహూకరించే డిగ్రీలూ, డిప్లొమాలకు పరిగణనను మరో సంవత్సరంపాటు అంటే 1962 సెప్టెంబరు 17 వరకూ, యూనియన్ పబ్లిక్ సర్వీసు కమీషనుతో సంప్రదించి భారత ప్రభుత్వం పొడిగించింది.

అడిగ్రీలివి: కాంగ్రీలోని గురుకుల్ విశ్వవిద్యాలయం బహూకరించే శాస్త్రి పట్టిని 'బి. ఎ.' పట్టానికి సమంగా పరిగణిస్తారు.

జనుయామిర్జియా ఇస్లామియా బహూకరించే సవద్.ఎ.ఆలీమీని బి ఇడి. లేదా బి.టి. డిగ్రీకి సమంగా పరిగణిస్తారు.

గురుకుల్ కాంగ్రీ బహూకరించే విద్యాధికారి. గురుకుల్ బృందావన్ బహూకరించే అధికారి పరీక్షలను మెట్రిక్కుకు సమంగా పరిగణిస్తారు

గ్రామీణ ఉన్నత విద్యా జాతీయ సంస్థ బహూకరించే గ్రామీణ సేవకుల డిప్లొమాను గురింపవలసిన విద్యాలయములు వేర్వేరు డిగ్రీలనే సమమైనవిగా శాశ్వతమైన పరిగణన పొందుతాయి.

గుంటూరుకు మరి రెండు
బట్వాడా ఆఫీసులు

:(ఆ):

పోస్టు మాస్టర్ జనరల్ వెల్లడి

గుంటూరు, ఆగస్టు 2

గుంటూరు పట్టణానికి ఇప్పుడున్న రెండు బట్వాడా ఆఫీసులూ కాక మరో రెండు డెలివరీ ఆఫీసులు ఈ వారం నుంచి ప్రారంభం కానున్నాయని, ఇక్కడకు వచ్చిన సందర్భంలో ఆంధ్రప్రదేశ్ పోస్టు మాస్టర్ జనరల్ వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్ పోస్టు మాస్టరు జనరల్ మార్కస్ డెలిమా, భారత వాణిజ్య మండలి వారు ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ, మూడు వారాల లోపల అన్ని కూర్పులు, మార్పులుగల్గిన పరికోతబెలిఫోన్ డైరెక్టరీ వెలువడనున్నదనీ, తలుగులో గూడా ఒకటి రాబోతున్నదనీ, ఇంతకాలం ఆలస్యం అయినందుకు తాము విచారిస్తున్నామనీ అన్నారు.

సభకు శ్రీ సుది మదర్శనం అధ్యక్షత వహించారు. శ్రీ సువ్వాడ మృత్యుంజయరావు, మండలి కార్యదర్శి పోసుమాన్సరు జనరల్‌కు ఒక వినతి పత్రాన్ని సమర్పించారు.

పరికోత బెలిఫోన్ డైరెక్టరీని చదవ దారులకు పంపిణీ చేయాలనీ, అవసరమయితే మూడు నెలలలోపారి మార్పులను తెలియజేసే జాబితాలు ప్రచురించాలనీ, ఇంజినీరు రాని వారి పేర్లు తలుగులో గూడా డైరెక్టరీలను ప్రచురిస్తుండాలనీ వినతి పత్రంలో కోరబడింది.

ఆటోమేటిక్ టెలిఫోన్ పద్ధతిని ఏర్పాటు చేయాలనీ, విజయవాడ గుంటూరు మధ్య ఇప్పటివలె రెండు మూడు గంటల ఆలస్యంగాకుండా సాధ్యమయినంత త్వరలో టెలిఫోన్ కాల్సు వచ్చేటటువంటి ఏర్పాటు చేయాలనీ గుంటూరు రైల్వేస్టేషనులో పోస్టాఫీసు స్థాయి హోదా మీద ఉండటంవలన పోస్టు చేయటానికి వెళ్లేవారు రైలు వచ్చినపుడు కాలా ఇబ్బందులు పడుతున్నారుగాన దాన్ని అక్కడ నుంచి తీసివేసి స్టేషను సమీపంలో ఉండేటటు పెట్టాలనీ, అ వినతి పత్రంలో కోరబడింది.

అక్కడ నుంచి అమలు పరుచుచున్న కొత్త రకపు టెలిఫోను పద్ధతి కొత్త వారిని నిరుత్సాహపరుస్తుందనీ, రోజుకు రెండు కాల్సు అయినా ఉచితంగా ఇవ్వలేకపోయినా అ చందాదారుడు మూడు నెలలకు రు. 50 కట్టడంలో అరంటీదనీ, కనీసం రోజుకు 20 సార్లు అయినా ఒక్కొక్క ఫోను మీద ఉచితంగా మాట్లాడే ఏర్పాటు చేయిందాలనీ భారత వాణిజ్య మండలి వారు అర్థించారు.

పిమ్మట పోస్టు మాస్టర్ జనరల్ సమాధానమిస్తూ, ఈ క్రొత్త విధానం మన ఒక్క ఆంధ్ర రాష్ట్రానికేగాదనీ భారత దేశ మంతటా ఉన్నదనీ, పైగా కాల్సుపెంచితే, చందాదారుడు ఫోను అదే క్రింద ఇంకా అదనంగా ఇమ్మనోవలసి వస్తుందనీ అన్నారు ఆటోమేటిక్ టెలిఫోన్ గుంటూరులో ప్రవేశపెట్టి ఉదేశంగలదనీ. కాని ఇప్పట్లో అది సాధ్యపడదనీ, భవన నిర్మాణం పూర్తి అయితే తప్ప, అవసరమైన యంత్రాలు పొందగలగడం తప్ప ఈ పని సాధ్యపడదనీ అన్నారు.

గుడ్సు బండిలో
రు. 50 వేల సరుకు
దోపిడీ
ఐదుగురు అరెస్టు

రాయఘర్, ఆగస్టు 2

గుడ్సు వ్యాగను బద్దలు కొట్టి రు. 50 వేలకు పైగా విలువగల రాగి తీగను అపహరించారనే నేరంపై దుర్గ్ జిల్లా పోలీసులు నేడు ఐదుగురిని అరెస్టు చేశారు.

దొంగిలించిన వారిలో ఇద్దరు ఖిలాయ్ రైల్వే యార్డులో తీగను కత్తిరిస్తుండగా గ్యాంగ్మెన్లు చూసి పట్టుకున్నారు.

ఈ ముఠాలోని మిగతా వారికోసం పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

గుడ్సుబండిలో చోరీ
ముగ్గురి అరెస్టు

కాజీపేటగూడెం, ఆగస్టు 2

కాజీపేట్లగూడెం పాదంపూడి స్టేషనుల మధ్య నడుస్తున్న గూడ్సు బండిలో నుంచి ఇనుప దువ్వలను అపహరించారనే నేరపై జంగారెడ్డిగూడెం వాస్తవ్యులు సత్యవరపు అప్పారావుగారు, మద్రిపాడి ఏసోబు వలూరి వెంకట రత్నంలను అరెస్టు చేసినట్లు తెలుస్తున్నది.

110 సంవత్సరాల
భారతీయ మహిళ మృతి

దర్భాంగ్, ఆగస్టు 2

పది సంవత్సరాల వయస్సులో 1860 లో దక్షిణాఫ్రికాకు వచ్చిన సుందరి అనే భారతీయ మహిళ ఇటీవలనే తన 110 వ ఏట కాలధర్మం చెందినట్లు తెలుస్తున్నది.

ఈమెకు ముగ్గురు కొడుకులు, ఏడుగురు కుమార్తెలూ ఉన్నారు. మనుమలు 300 మందిదాకా ఉన్నారట.

భూమి బీటలు వారి
55 మంది మృతి

గార్వాల్, ఆగస్టు 2

ఉత్తర ప్రదేశ్ పరిహద్దులలోని జామోలీ గ్రామంలో మొన్న శుక్రవారం రాత్రి భూమి బీటలువారింది. ఆ సంఘటనలో 55 మంది మరణించారు.

రెండురోజుల విపరీత వర్షాల ఫలితంగా కేదార్‌నాథ్ తోవలో పట్టి కేలపార్ గ్రామంలో భూమి బీటలు వారి గ్రామ మంతా కప్పబడిపోయింది. ఈ గ్రామంలో నివసించే పన్నెండు వంశాల ప్రజలూ అనువులు కోల్పోయినట్లు తెలుస్తున్నది.

ఇందరిలోనూ ఒక ఏడేళ్ళ బాలిక ఎలానో తప్పించుకొని బైటపడింది.

మృత గాత్రాలకోసం గాలించగా కొన్ని మాత్రమే దొరికాయట.

బందరు పురపాలక
సంఘ వ్యవహారాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

బందరు, ఆగస్టు 2:

జులై 21 వ జరిగిన పురపాలక సంఘ సమావేశం నుంచి అయిదుగురు ప్రతిపక్ష సభ్యులు నిష్క్రమించారు. విద్యుచ్ఛక్తి కాలప్రాధాన్యతకు గల గడువును పొడిగించమని ప్రభుత్వానికి విన్నవించుకొనే నిమిత్తం ఏర్పడిన ప్రతినిధి వర్గంలో డాక్టర్ కె. వెంకటరామశాస్త్రిని నియమించవలసిందుకు సిరవరసూచరంగా ప్రతిపక్ష సభ్యులు పైచర్య తీసుకొన్నారట. సమావేశానికి ఉపాధ్యక్షుడు శ్రీ ఎ. వి. రామారావు అధ్యక్షత వహించారు. ప్రతినిధి వరంలో డాక్టర్ వెంకటరామశాస్త్రిని కూడా చేర్చమని ప్రతిపక్ష సభ్యుడు శ్రీ ఎస్. సుబ్రహ్మణ్యం ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనను అధ్యక్షుడు నిరాకరించడంతో శ్రీ గుమూర్తి సమావేశంనుంచి నిష్క్రమించారు అయన వెనుకనే శ్రీ పి. సత్యనారాయణ, బి. లక్ష్మయ్య, జి. పెద్ద వారేశ్వరరావు డాక్టర్ వెంకటరామ శాస్త్రి సమావేశంనుంచి నిష్క్రమించారు.

అన్నారు.

పోలీసుల్లో పద్ధతిని ప్రచారంలోకి తీసికొని రాకపోటానికి వర్తకులు కృషి చేయాలనీ, పబ్లిక్ జాలీ అధికారులు ఎంతో ప్రయోజనం ఉన్నచోట, లాభదాయకంగా ఉండేచోట నిలకొల్పబడగలవనీ అన్నారు పోస్టు మాస్టరు జనరలు.

మూడవ ప్రణాళికా కాలంలో ఎన్నో పనులు జరుగవలసియున్నవనీ, అందుకు అవసరమయిన ప్లానులు సిద్ధపరచటం గూడా జరిగిందనీ, కాని సామగ్రి, ఇవ్వవలసినదనీ, ఏదయినా కాలా పని జరుగగలదనీ అన్నారు పోస్టుమాస్టరు జనరల్.

శ్రీ పి. మృత్యుంజయరావు వందన సమర్పణతో సభ ముగిసింది.

జనవాణి

పాఠశాలలలో యూనిఫారం నిర్బంధం సడలించాలి

ఆకాశవాణి

శుక్రవారం

4-8-1961

హైదరాబాదు-ఎ

ప్రసారము 1

405.4 మీ (740 కిలోసై)

ఉ 6.30* సుప్రభాత్ 6.35 భక్తిరంజని 6.55 కార్యక్రమ వివరణ 7.00 తెలుగులో వార్తలు 7.15 పిల్లల్ప 7.40 గాంధీకథ 8.00 ఆంగ్లమున వార్తలు 8.15 హిందీలో వార్తలు 8.30 హిందూస్తానీ సంగీత కచేరి 8.45 ప్రసారసమాప్తి.

ప్రసారము 2

మ॥ 11.40* మాధ్యమిక పాఠశాలలకు 12-10 ఉన్నతపాఠశాలలకు 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడనుండిరిలే) 1.00 శ్రీలకు (హిందీ) 1.30 డి. వి. పలూస్కర్ 1.50 తెలుగులో వార్తలు 2.00 హైదరాబాదు బి పలె 2-10 ఉర్దూలో వార్తలు 2.20 హైదరాబాదు బి పలె 2.30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

ప్రసారము 3

సా॥ 6.00 స్థానికప్రకటనలు 6.05 6.15 కడంబ కార్యక్రమము 7.00 తెలుగులోవార్తలు 7.15 గాంధీకథ 7.30 కర్ణాటక సంగీతకచేరి 9.00 ఆంగ్లమున వార్తలు 9.15 ఉర్దూలో వార్తలు 9.30 నాటక 9.45 సుగమ్ సంగీత్ 10.00 ఎస్. డబ్ల్యు. రగే 10.30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్—బి

ప్రసారము 1

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6.30* హైదరాబాదు ఎ పలె 8.45 ప్రసారసమాప్తి.

ప్రసారము 2

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 11.40* హైదరాబాద్ ఎపలె 12.10 సీమ; నిలయ విద్యాంపుడు 12.30 హైదరాబాదు ఎ పలె 1.00 పి. పెల్లప్ప 1.30 హైదరాబాద్ ఎ పలె 2.00 షేక్ హుస్సేన్ సాహెబ్ వాదవ్వరం 2-30 వాతావరణసూచన ప్రసారసమాప్తి.

ప్రసారము 3

66.12 మీ (4990 కిలోసై)

సా॥ 6.00* హైదరాబాదు ఎ పలె 6.15 గ్రామస్థుల కార్యక్రమము 7.00 తెలుగులో వార్తలు 7.15 గ్రామస్థులకార్యక్రమము 7.30 హైదరాబాదు ఎ పలె 9.15 లలిత సంగీతం 9.30 హైదరాబాదు ఎ పలె 10.30* వాతావరణ సూచన. ప్రసారసమాప్తి.

విజయవాడ

357 1 మీ (840 కిలోసై)

ప్రసారం 1

ఉ॥ 6.30 సుప్రభాత సమయం 6.35 భక్తిరంజని 6.55 ప్రసార విశేషాలు 7.00 తెలుగులో వార్తలు 7.15 హైదరాబాద్ ఎ పలె 7.40 గాంధీకథ 8.00 ఆంగ్లమున వార్తలు 8.15 హిందీలో వార్తలు 8 30 ప్రసారసమాప్తి.

ప్రసారం 2

మ॥ 11.30 లలితసంగీతం 11.40 మాధ్యమిక పాఠశాలలకు 12-10 క్లారినెట్: నిలయవిద్యాంపుడు 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 సంగీతకచేరి వయొలిన్ 1.30 భజన్ 1.50 తెలుగులోవార్తలు 2.00 ప్రసార సమాప్తి.

ప్రసారం 3

సా॥ 6.00 స్థానికప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 గ్రామస్థుల కార్యక్రమము 7.00 తెలుగులోవార్తలు 7.15 గ్రామస్థుల కార్యక్రమం 7.30 కర్ణాటక సంగీతకచేరి 9.00 ఆంగ్లమున వార్తలు 9.15 త్యాగరాజకృతి సమాప్తాయం 9 30 రఘునాదాభ్యుదయం 9.45 సంగీతకచేరి వయొలిన్ 10.30 వాతావరణ సూచన ప్రసారసమాప్తి

అష్టగ్రహ కూటమి
ఉపశాంతికి క్రతువులు

విజయవాడ, ఆగస్టు 2

విజయవాడ బ్రాహ్మణ యాజ్ఞిక సంఘం యాజమాన్యమున జులై 29 30 తేదీలలో శ్రీ భ్రమరాంబా మల్లేశ్వరాలయములో అష్టగ్రహ కూటమి వలన కలుగనున్న కీడుకు శాంతి కొరకు క్రతువు, డా॥ రాధాకృష్ణన్‌గారి విజ్ఞప్తి మనుసరించి డా. రాజేంద్రప్రసాద్‌గారి ఆరోగ్యాభివృద్ధి కొరకున్నూ, అహోరాత్రాలు ఖండకబ్రహ్మోపాసనా మహాయజ్ఞము వేదపండితులచే జరుపబడినది. రుద్రపారాయణాది పూజలు అభిషేకములు జరిగి హోమము చేయబడినది. ఈ సందర్భమున 30-7-61 సాయంత్రం శ్రీ భ్రమరాంబా మల్లేశ్వరాలయములో జరిగిన సభకు విజయవాణి సంపాదకులు శ్రీ మల్లెల శ్రీరామమూర్తి అధ్యక్షత వహించి యాజకుల కర్తవ్యమును గురించి, బాధ్యతలను గురించి, దుష్కాలమైన యీ సమయములో బ్రాహ్మణుల కర్తవ్యమును గురించి ఉపన్యసించారు శ్రీయుతులు హరిహరసుబ్రహ్మణ్యశాస్త్రి, అంబటి పూడి కొండయ్యశాస్త్రి నిలుకూరు శ్రీరామశాస్త్రి, డి.వి కృష్ణయ్య. ధూళిపాళ అయోధ్య రామయజ్వ, లింగంభొట్ల రామకృష్ణశాస్త్రి సంమాపశ్యకతను బగురించి అష్టగ్రహ కూటమిని గురించి శ్రీ బ్రహ్మోపానవ శత రుద్రీయ ముమున్నగు విషయాలపై ఉపన్యసించారు.

యాజక సంమాధ్యక్షులు శ్రీ విమ్మగడ్డ సీతరామయ, యాజకులందరు సభ్యులుగా చేరి బలవర్ధ పలెనని చెప్పారు. సంపు కార్యదర్శి తొగరాత్రి పార్వతీశం నివేదిక చదివి దాతల పేర్లు వినిపించారు. శ్రీ యనమండ్ర విస్సకృష్ణయ్య వందనములర్పించారు. ఈ రెండు రోజులు వేలాది శ్రీ పురుషులు యజ్ఞమునకు వచ్చారు.

అర్యా,

ప్రభుత్వం ఈ యేడాది నుంచి నిర్బంధంగా ప్రాథమిక విద్యను బోధించడానికి సంకల్పించడం బీద ప్రజలకు ఎంత ఆనందాన్ని కలిగించిందో ఆ ప్రభుత్వ పాఠశాలలలో అధికారులు అవలంబించే విధానాలు అంత విచారాన్నీ కలిగిస్తున్నాయనడానికి ఒక నిదర్శనం స్వామభవం మీద విద్యాశాఖకు చెప్పకుంటున్నాను:

సికింద్రాబాద్. కింగ్స్ వేలో నిన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుకొనుచున్న బాలుమార్తె లిదరినీ ఈ వాడు బడినుంచి ఇంటికి పంపేశారు. కారణం విచారించగా యూనిఫారం దుస్తులు లేనందున అటు చేసినట్లు తెలిసింది. ఈ విషయమై పాఠశాల ప్రధానాధికారితో సంప్రదించుటకు వ్యయముగా వెళ్ళి చూడగా బడిసింహద్వారములో ఎందరో బాలికలువావలోతడుస్తూ నిలబడి ఉన్నారు. వారందరికీ యూనిఫారం దుస్తులు లేనందున ప్రవేశము లభించలేదు.

ఈ విషయమై నేను ప్రధానోపాధ్యాయినితో సంప్రదించి విషయం ప్రభుత్వంతో తెరిగి చెప్పాను.

చదువు ఉచితంగా చెప

పొరుగు రాష్ట్రాలతో సరిహద్దుల సర్దుబాటు

—:(o):—

ముఖ్యమంత్రికి ఆంధ్ర మహాజనసభ విజ్ఞాపన పత్రం

హైదరాబాదు, ఆగస్టు 2

ఆంధ్ర ప్రదేశ్‌కు యిరుగుపొరుగు రాష్ట్రాలయిన ఒరిస్సా, మహారాష్ట్ర, మద్రాస్‌లతో సరిహద్దు సర్దుబాట్లను త్వరపడవలసిన విషయాన్ని, అంధ్రప్రదేశ్ నిర్మాణసమయంలో తెలంగాణాకు యిచ్చిన హామీలనూ, వాగ్దానాలనూ, రక్షణలనూ పరిరక్షించాలని కోరుతూ ఆంధ్ర మహాజనసభ నేడు రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యకు ఒక మహజరును సమర్పించింది.

సరిహద్దుల సర్దుబాట్లకు అఖిల భారత సరిహద్దుల కమిషన్ ఏర్పాటు భేరాలని గూడా ఈ సభవారు అభ్యర్థించారు.

మహారాష్ట్రతో సరిహద్దుల విషయంలో ఆంధ్ర శాసనసభ యిదివరలో ఏకగ్రీవంగా ఒక తీర్మానాన్ని ఆమోదించి వున్నదని, కాని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరివంచ, బన్సరి వందలో కొన్ని భాగాలు పూర్తిగా తెలుగు మాట్లాడే ప్రాంతాలైనా వాటి సంగతి యింత వరకూ పట్టించుకోలేదని ఈ మహజరు వివరించింది.

మద్రాస్, మన రాష్ట్రం సరిహద్దుల విషయం ప్రస్తావిస్తూ ఆనాటి ఆంధ్రప్రభుత్వం అప్రమత్తంగా వున్నట్లయితే యిప్పటికంటే 100 గ్రామాలకు పైగా ఆంధ్రలోకి వచ్చి వుండేవనీ, ఆ ప్రభుత్వం కనీసం పరిధైన రాష్ట్రపటాన్ని చూపలేక పోయిందనీ, ఈ మహజరు విమర్శించింది.

ఒరిస్సాలో తెలుగు ప్రాంతాలు 1936 నుంచి అన్యాయంగా, బలవంతంగా చేర్చబడినప్పటికీ, ఈ వాటి పరభూ ప్రభుత్వం ఏమీ ఖాతరు లేకుండా వాటి సంగతి పట్టించుకోవందుకు ఈ మహజరు విచారం ప్రకటించింది.

తెలంగాణాలోని భూములను యితర ప్రాంతీయులు కొనుగోలు చేయకుండా శాసనం చేయటాన్ని ఈ మహాసభ సమర్థించింది.

సికిందరాబాద్ కేంద్రంగా రాష్ట్రానికి ప్రత్యేక రైల్వేమండలం కావాలనీ, రైల్వేమార్గాలు విద్యుదీకరణం చేయాలనీ, కాకినాడ, పిఠాపురం మధ్య, రేణిగుంట, తిరుపతిలమధ్య క్రొత్తరైలుమార్గాలు వేయాలనీ, వాల్తేరు తిరుపతిలమధ్య సరాసరి రైళ్ళు వేసే విషయం రైల్వేవారితో పాటు దేవస్థానాలవారు గూడా పూనుకోవాలనీ, ఈ మహాసభ అభ్యర్థించింది.

సిద్ధాంతం కోసమైన 1951 నాటి కృష్ణా గోదావరీ నదీజలాల ఒప్పందాన్ని తిరగదోడరాదనీ, పోచంపాడు శ్రీశైలం ప్రాజెక్టుల నిర్మాణం తక్షణం అనుమతింపబడాలనీ, రామపాదసాగర్ లేక యీ పూర్ ప్రాజెక్టు ప్రారంభించి రాష్ట్రం యొక్క ఆహార, వరద సమస్యలను పరిష్కరించాలనీ ఈ మహజరు ద్వారా మహాసభ అభ్యర్థించింది.

స్వర్గీయ శ్రీ పన్నాలాల్ మోదీ పర్యంత సందర్భంగా గత సోమవారంనాడు ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య కీర్తిశేషులకు చిత్రపటానికి ఆవిష్కరించినప్పటి దృశ్యం. ఆనాటి సమావేశంలో సంగీత కళకు పరిచిన శ్రీ దేవేంద్రి ముత్యార్ (శ్రీపన్నాలాల్ శిష్యుడు)ను పై చిత్రం మధ్య భాగంలో చూడవచ్చు.

సచివాలయ సమస్య

మంత్రివర నిర్ణయం మార్చడానికి పౌర మండలి ఆందోళన

హైదరాబాదు, ఆగస్టు 2

జేగంపేటలోనే సచివాలయ నిర్మాణం జరిగి తీరుతుందని రాష్ట్ర శాసన సభలో ముఖ్యమంత్రి చేసిన వ్యవగంపై చర్చ జరపడానికి శ్రీ మనోహరసింగు అధ్యక్షతను వ్యతిరేక సంఘటన పౌర మండలి సమావేశమైంది.

రాజ్యాంగానికి విరుద్ధం కాని రీతిలో ఆందోళన సాగించి మంత్రివర్గ నిర్ణయాన్ని మార్చడానికి వీరు తీర్మానించారు. తెలంగాణా ప్రాంతీయ సంమార్యక్షునితో కూడ ఈ విషయమై సంప్రదింపులు జరపనిశ్చయించారు.

సోవియట్ ఆర్థిక రాజకీయవ్యవస్థలు

తనకు శరిపడవని శ్రీ జయప్రకాశ్ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 1

రష్యా ప్రజపట తనకంతో గౌరవ ప్రపత్తులున్నాయని, అయినా రష్యావద్ధతి ఆర్థిక, రాజకీయవ్యవస్థలు భారతదేశంలో నెలకొనడం తనకష్టంలేదని సర్వోదయ వాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ అన్నారు.

మాస్కో నిన్న ప్రచారితమైన రష్యా కమ్యూనిస్టుపార్టీ కొతప్రణాళికపైన వాఖ్యానించమని అడుగగా శ్రీ నారాయణ్ ఇలా అన్నారు తమ పద్ధతి వ్యవస్థ (కమ్యూనిజం) ప్రపంచంలోని తదితర వ్యవస్థలన్నిటి కంటె మెరుగైనదని రష్యనులు అనవచ్చు. ప్రపంచంలోని ఇతర దేశాల గురించినాకు తెలిగుదు కాని నా మటుకు నేను రష్యావద్ధతి ఆర్థిక రాజకీయ వ్యవస్థలను అంగీకరించలేను.

రాజస్థాన్‌లో 230 వేల పశువుల నష్టం : బారీవర్షాల ఫలితం

జయపూర్, ఆగస్టు 2

రాజస్థాన్ వాయవ్య సరిహద్దులలోని ఎడారి జిల్లాలైన జైసల్మీర్, బర్మార్‌లో ఇటీవలి బారీ వర్షాల కారణంగా 2లక్షల 30వేల పశువులు నశించాయని అధికార ప్రకటన తెలుపుతున్నది.

ఈ ప్రాంతంలో పాడి మీద బ్రతికే ప్రజలకు ఈ పశునష్టంవల్ల రెండు కోట్ల ఆదాయం పడిపోయిందని కూడా వీరు ప్రకటించారు.

జైసల్మీర్ జిల్లాలో 2 వేల 5వందల పాడి ఆవులూ, 75 వేల మేకలూ, గొర్రెలూ 500 గాడిదలూ, 90 ఒంటెలూ మృతినొందాయి.

ఈ ప్రాంతీయులు మంచునిండిన మైదానాలపై పేరుకొనే ఇసుకనేలలో వ్యవసాయం సాగిస్తారు. ఈ ఇసుక పొరకూడా పోవడం వల్ల ఇప్పుడు వ్యవసాయావకాశాలు లేవు.

రాజస్థాన్ ప్రభుత్వం జైసల్మీర్ ప్రజలకు 5 లక్షలూ, బార్మర్ ప్రజలకు 1 లక్ష రూపాయలూ మంజూరు చేసింది.

రాజమండ్రి, తాడేపల్లిగూడెం, దుగ్గిరాలలో కొత్తగిడ్డంగులు

న్యూఢిల్లీ, ఆగస్టు 2

ఈ ఆర్థిక సంవత్సరంలో మొదటి నాల్గునెలలలోనూ కేంద్ర గిడ్డంగి సంస్థ 10 కొత్త గిడ్డంగులను తెరిచింది. ఇప్పుడు యీ సంస్థ అధ్వర్యంక్రింద దేశవ్యాప్తంగా 50 గిడ్డంగులున్నాయి.

అమృత్‌సర్, అబోహర్, మాన్యా, కర్నాల, పోస్పేట్ (పంజాబు) రాజమండ్రి, తాడేపల్లిగూడెం, దుగ్గిరాల (ఆంధ్రప్రదేశ్), క్విలాన్ (కేరళ), మొదినా (మధ్యప్రదేశ్) లలో కొత్తగిడ్డంగులు తెరిచారు. మొదినాలోతప్ప, యితర కేంద్రాలలో యీ గిడ్డంగులను అద్దెకు తీసుకున్నారు. అక్కడ స్వంత గిడ్డంగులు నిర్మించేందుకు యీ సంస్థ చర్యలు తీసుకుంటోంది.

ఇల్లుకూలి ఒకస్త్రీ మరణం

మహబూబ్‌నగర్, ఆగస్టు 2

మహబూబునగరం జిల్లా గద్వాలలో జూలై 30, 31 వ తేదీలలో ఎడతెరిపి లేకుండా కుండపోతగా వర్షాలు కురిసినందువల్ల 307 ఇండ్లు కూలిపోయాయి. ఇందువల్ల రూ. 24,835 నష్టం కలిగి ఉంటుందని అంచనా. మోసమ్మ అనే 70 సంవత్సరాల వృద్ధ స్త్రీ ఇల్లు కూలడంవల్ల చనిపోయింది.

ఆర్థిక మంత్రి పర్యటన

ఆర్థిక న్యాయశాఖల మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఆగస్టు 7 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు బయలుదేరి నిజామాబాదు ఇండ్లూ అర్మూర్ వెళ్లి అదే రోజు రాత్రి 12 గంటలకు రాజధానికి చేరుకుంటారు.

ప్రధాని జాతీయ సహాయనిధికి విరాళాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 2

భారత ప్రధాని జాతీయ సహాయ నిధికి జూలై 24 వ తేదీనుండి 30 వ తేదీవరకు దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వ్యక్తుల వద్దనుండి సంస్థలవద్దనుండి రూ. 1,50,369.02 ల మొత్తం విరాళంగా అందింది ఇటీవల ప్రధానమంత్రి పిజ్జిని చేసినప్పటినుండి జూలై 30 వ తేదీవరకు మొత్తం రూ. 7,92391.93 ల వరకు విరాళాలు అందాయి.

ఇటీవల విరాళాలు పంపిన వారిలో బొంబాయిలోని ఒక పాఠశాల బాలబాలికలు కూడా ఉన్నారు. వందరూపాయలలోపు విరాళాలు 160 అందాయి.

స్వాతంత్ర్య దినంనాడు బాణాసంచా ప్రదర్శనలు

హైదరాబాదు, ఆగస్టు 2

స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంగా 1961 ఆగస్టు 15 వ తేదీ రాత్రి యీ క్రింద పేర్కొన్న ప్రదేశాలలో బాణాసంచా ప్రదర్శనలు జరపడానికి ప్రభుత్వం నిశ్చయించింది.

గోషామహల్ స్టేడియం (ఫుట్‌బాల్ ఆట ముగిసిన వెంటనే బాణాసంచా కాల్చడం మొదలవుతుంది.)

వార్‌మినార్ రాత్రి 7–45 గంటలకు ఫతేమైదాన్ రాత్రి 8–15 గంటలకు కర్బలామైదానం రాత్రి 8–45 గంటలకు సికిందరాబాదు పెరేడ్ మైదానం 9–15 గంటలకు ట్రిమల్‌ఖరి రాత్రి 9–30 గంటలకు ప్రారంభమవుతుంది.

అస్సాం కొండ ప్రాంతాలకు స్కాట్లండ్ ఫక్కి రాజ్యాంగం

షిల్లాంగ్, ఆగస్టు 2

అస్సాం కొండ జాతుల సమాఖ్య ఇక్కడ రెండు రోజులపాటు సమావేశమై తమ ప్రాంతాలను స్కాట్లండు పరిపాలనా విధానం అభిలషణీయమని తీర్మానించారు.

భారత ప్రధాని, దేశీయాంగ మంత్రి చేసిన సూచనలను రాజ్యాంగంలో చేర్చాలని ఈ సంఘం కోరింది.

తాండూరు మార్కెటుసంఘం

హైదరాబాదు ఆగస్టు 1

తాండూరు వ్యాపారాయికమార్కెట్ సంఘంలో వర్తకుల ప్రతినిధులుగా శ్రీయుతులు నై విరన్న, ఎ.వీరయ్య, ఎస్. పరశింలు, మాతిలాలలు ఎన్నికైనారు.

గాంధీజీ చదువుకొన్న పాఠశాల

జాతీయం చెయ్యాలని అభ్యర్థన

అహ్మదాబాద్, ఆగస్టు 2

మహాత్మాగాంధీ విద్యాభ్యాసం చేసిన రాజకోటలోని ప్రభుత్వ అల్ఫ్రెడ్ ఉన్నత పాఠశాల భవిష్యత్తు స్థితిని వివరించమని ప్రధాని నెహ్రూ గుజరాత్ ప్రభుత్వాన్ని కోరినట్లు తెలుస్తున్నది.

సౌరాష్ట్ర ప్రతినిధి వర్గం ప్రధాని వికలనుకొని ఈ పాఠశాలను ప్రయివేట్ యాజమాన్యానికి వదలకుండా జాతీయ స్మృతి చిహ్నంగా ఉంచాలని పట్టుబట్టిన కారణంగా ప్రధాని ఇలా కోరారని తెలుస్తున్నది.

ఎనుములవండ్లపల్లిలో హరిజన దినోత్సవం

బీదలకు వస్త్రదానం

ముదిగుబ్బ, ఆగస్టు 2

ఎనుములవండ్లపల్లి గ్రామంలో జరిగిన హరిజన దినోత్సవ సందర్భంలో సమాజాభివృద్ధి అధికారి శ్రీ ఎల్. నూర్యాచంద్రారెడ్డి తన విస్తరణాధికారతోపాటువెళ్ళి రోడను పరిశుభ్రపరిచి, రెండు పెంటగోతులను త్రవ్వారు. ప్రతి ఇంటికి ప్రత్యేకంగా ఒక్కొక్క పెంటగోయి ఉండాలని గ్రామస్థులకు వీరు సూచించారు.

అనంతరం జరిగిన బహిరంగ సభలో బీద ప్రజలకు సమాజాభివృద్ధి అధికారి వస్త్రాలను పంచిపెట్టారు.

దహౌమీ రిపబ్లిక్ వార్షికోత్సవం

కటోనూ, ఆగస్టు 2

మూడువందలు సంవత్సరాల నుంచి పోర్చుగీస్ ఆధిపత్యంలో వుంటున్న దహౌమీలోని అబాంటిక్ కోస్తా పట్టణం సాబోజువాన్‌డి అజుడాలోని పోర్చుగీస్ పరగణాపై దహౌమీ సైనికులు గత అర్ధరాత్రి పేళ దాడి చేసి. అక్కడలో ఉంటున్న ఏకైక పోర్చుగీస్ అధికారి ఘోరంగా రెసిడెంటును నిర్బంధించి స్వాతంత్ర్య సమరాన్ని సంపూర్ణం చేశారు. దహౌమీ ఉపాధ్యక్షుడు చూస్తుండగా, ఆ పోర్చుగీస్ రెసిడెంటును పర్యక్కనున్న నైజీరియాలోకి సొలిమెరలు దాట గొట్టారు.

హనుమంతరాయ గ్రంథాలయం

కార్యవర్గం ఎన్నికలు

విజయవాడ, ఆగస్టు 2

శ్రీ వెలిదండి హనుమంతరావు గ్రంథాలయ కమిటీ ఎన్నికలు ఇటీవల గ్రంథాలయ భవనంలో జరిగాయి. ఈ క్రింది వారు నూతన కార్యవర్గంగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

అధ్యక్షులు: శ్రీ జయన్న తీనయ్య
ఉపాధ్యక్షులు: శ్రీ వి. రాజగోపాలం, యం. సాంబశివరావు. కార్యదర్శి. వి. వెంకటేశ్వరరావు. సహాయ కార్యదర్శి: కె. కుటుంబరావు, కోశాధికారి. బి. వెంకట్రామయ్య, కమిటీ సభ్యులు. శ్రీయుతులు మతిల శ్రీ రామమూర్తి. గడియారం హనుమంతరావు - శ్రీనివాస చక్రవర్తి. సుబ్బారావు పై హరినారాయణ. వెంకటపతిరాజు. జి. బల్లణ శాస్త్రి. జగన్నాథం. కె. గోపాలరావు. జె. వి. పున్నయ్య శాస్త్రి ఎ. చౌదరి.

శ్రీ ప్రగడ కొటయ్య ఆరోపణలు

(1 వ పేజీ తరువాయి)

ఈ వ్యవహారంతో ప్రభుత్వానికి కూడా సంబంధం ఉన్నది ఆరోపణలు జరిగిన వంటనే మంత్రి సమాధానమిచ్చివుట్టయితే చర్చకు చర్చ అవసరమయి ఉండేది కాదు. ఈ వ్యక్తిగత వివరణతో పొనివ్వబానికి ఇదేమి చిన్న విషయం కాదు. సభా నిబంధనలను అంతా పరిమితంగా అర్థం చేస్తూకొన్నటయితే మంత్రి సమాధానంపై చర్చ జరగాలని ఇదుగో నేను ఇప్పుడు లాంఛనంగా తీర్మానానికి నోటీసు ఇస్తున్నాను.

శ్రీ గౌతు లచ్చన్న: ప్రతిపక్ష నాయకుడు చెప్పినట్టు ఈ ఆరోపణలు చాలా తీవ్రమైనవి. అది మంత్రిగా శ్రీ లక్ష్మణ్ పరిపాలనకు సంబంధించినవి. వాటిపై న్యాయ విచారణజరగవలసిన అవసరం ఉంటుంది. అంత తేలికగా తీసిపారవేయటానికి వీలు లేదు.

శ్రీ ఆర్. ఎల్. ఎస్. దొర (కాం): మంత్రిప్రవరసపై చర్చ జరగటానికి నిరిష్టమైన అభిశంసన తీర్మానం ఒకటి ఉండాలి. ఇప్పుడు సభ ముందు అటువంటి తీర్మానమేమీ లేదు.

సదాపతి: ఆ అభిప్రాయంతో నేను ఏకీభవిస్తాను. ఇప్పుడు వ్యక్తిగత వివరణ మాత్రమే జరుగుతుంది ప్రతిపక్షాలవారు చర్చ లేవదీయదలచినట్టయితే అభిశంసన తీర్మానం ప్రతిపాదించాలి.

ప్రతిపక్షాల హక్కు

శ్రీ సుందరయ్య: ఆరోపణలు చేసినప్పుడు అవకాశం జారవిడుచుకున్న మంత్రి ఇప్పుడు వివరణ చేయటానికి వీలులేదు. ఆయన పత్రాలకోసం అడిగాడు. వాటిని పరిశీలించటానికి గడువు తీసుకొన్నాడు. మీ రూలింగ్ లేనిపక్షంలో మంత్రి అన్నిన సమాధానంపై గవర్నర్ ప్రసంగంపై చర్చ సందర్భంలోని మేము మా అభిప్రాయాలను వెలిబుచ్చ గలిగి ఉండేవారము. నమయం ఇస్తూ మీరు రూలింగ్ ఇవ్వని పక్షంలో తమ సహచరుని సమర్థిస్తూ ముఖ్యమంత్రి చెప్పిన విషయాలకు కూడా ఇదే వర్తించి ఉండేది.

శ్రీ కొండాలక్ష్మణ్: ఆరోపణలు నేను హైదరాబాద్ కేంద్ర వేతన సహకార సంఘం అధ్యక్షుడుగాను, పారిశ్రామిక సంఘాల సమాఖ్య అధ్యక్షుడుగాను, ఉప సభాపతిగాను, మంత్రిగాను చేసిన పనులకు సంబంధించినవి. బహుశా నా ప్రజాజీవితా న్యంతటిని రచ్చకీడ్చటమే అవుతుంది ఉంటుంది.

శ్రీ లచ్చన్న: లక్షలాది రూపాయల ప్రజాధనం కైంకర్యం అయిందని, మంత్రి ఆక్రమానికి దిగాడని గౌరవనీయుడైన ఒక సభ్యుడు సభలో ఆరోపణ చేశారు. వాటిని సభ పరిశీలించాలి.

మంత్రిగా ఉండటానికి తగని వ్యక్తి

శ్రీ కోటయ్య: నా ఆరోపణలు వ్యక్తిగతంగా ఆయన ఏమి చేశాడనే విషయానికి సంబంధించినవి కావు. 1958, 59, 60 సంవత్సరాలలో వివిధ ప్రజా సంస్థలు తమ అధీనంలో ఉన్నప్పుడు తాను చేసినపనులు మంత్రిగా ఉండి ఇప్పుడు ఎలా కప్పిపుచ్చటానికి ప్రయత్నిస్తున్నారో చెప్పాను. ఆయన మంత్రిగా ఉండటానికి తగడని చూపటానికే నేను అవన్నీ వివరించాను. ఈ విషయాలను నేను ముఖ్యమంత్రి దృష్టికి కూడా తెచ్చాను. న్యాయం జరుగుతుందనే ఆశతో ఇప్పుడు వాటినే ఇక్కడ ప్రస్తావించాను.

సభాపతి: సభ్యుడు మంత్రిని అభిశంసించ దలచాడు....నేను పత్రాల పరిశీలనకు సమయం ఇచ్చినమాట నిజమే. ప్రతిపక్ష నాయకుడు తమ అభిప్రాయాలను వెల్లడించ నిచ్చునని కూడా అన్నాను.

శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు (కాం): వ్యక్తిగత వివరణ ఏ సమయంలో ఇవ్వాలని నిబంధనలో ఎక్కడా చెప్పలేదు. మంత్రి ప్రసంగనపై చర్చ అభిశంసన తీర్మానం ద్వారా తప్ప జరగటానికి వీలులేదని అభిశంసనా తీర్మానం యానిత్ మంత్రివరానికి వ్యతిరేకంగా ప్రతిపాదించవలసి ఉంటుంది. వ్యక్తిగత వివరణపై చర్చకు అనుమతించే అధికారం సభాపతికి లేదు.

శ్రీ ఆర్. ఎల్. నరసింహారావు (కమ్యూ): ఈ సభలో సభాపతి అధికారానికి లోబడని విషయ మేదీ లేదు.

మార్గమేమి?

సభాపతి: అదినిజం. అయితే మంత్రివర్గంలో అవిశ్వాసాన్ని ప్రకటించవలసిన అవసరం లేకుండా ఒక మంత్రి యొక్క ఒక ప్రత్యేక చర్యను అభిశంసించటానికి నిబంధనలలో అవకాశం ఏమీ లేదా? 75 వ నిబంధన మంత్రి వర్గంలో అవిశ్వాస ప్రకటన గురించి మాత్రమే ప్రస్తావిస్తున్నది.

శ్రీ సుందరయ్య: నేను 70 వ నిబంధన క్రింద చర్చ జరపాలని కోరుతున్నాను.

శ్రీ లచ్చన్న: చర్చ జరగడం అత్యవసరం. సభాపతి తగు నిబంధనలు రూపొందించి తమ అభిప్రాయాలు ప్రకటించే తమ హక్కుకు భంగం కలుగరాదనేదే ప్రతిపక్షం కోరిక అని. ఏ నిబంధన క్రింద చర్చకు అనుమతించటానికి వీలుందో పరిశీలించి ఆగస్టు 7 వ తేదీ నాడు రూలింగ్ ఇవ్వగలమని సభాపతి అన్నారు.

అప్పుడు శ్రీ కోటయ్య తానుచేసిన ఆరోపణలకు సంబంధించి తమ అందుబాటులో ఉన్న వ్యక్తులను రేపు సభకు సమర్పించటానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు.

ప్రతిపక్షాలు సమైక్యం కావలసిన ఆవశ్యకత

—:(o):—

రాష్ట్ర ప్రజాపార్టీ కార్యవర్గ సమావేశం అభ్యర్థన

హైదరాబాదు, ఆగస్టు 2

ప్రతిపక్షాలన్నీ ఒక కార్యక్రమం నిర్ణయించుకుని సమైక్యంగా వచ్చే ఎన్నికల్లో పోటీచేయడానికి సంసిద్ధం కావాలని ఆంధ్రప్రదేశ్ ప్రజాపార్టీ కార్యవర్గం నేడిక్కడ సమావేశమై తీర్మానించింది.

పారి అధ్యక్షునితో సంప్రతించి స్థానిక అవసరాలకు సరితూగ ఎన్నికల విధానాన్ని ఏర్పరచుకునేందుకు స్థానిక పార్టీ శాఖలకు కార్యవర్గం అనుమతి యిచ్చింది.

ఈ సమావేశానికి శ్రీ తెన్నేటి విశ్వనాథం అధ్యక్షత వహించారు.

మంత్రులు, జిల్లా పరిషత్తులు, పంచాయతీ సమితుల అధ్యక్షులు తమ పదవులకు రాజీనామాలు చేసి వచ్చే ఎన్నికలో, పార్లమెంటు, వివిధ రాష్ట్ర శాసనసభలకు పోటీచేసేందుకు వీలుగా న్యాయబద్ధాన్ని సవరించమని కేంద్ర ప్రభుత్వాన్ని ఈ కార్యవర్గం అభ్యర్థించింది.

రాష్ట్ర శాసనసభా స్థానాల్లో నగరం వాటికి పార్లమెంటు స్థానాల్లో నగానికి అభ్యర్థులను నిలపాలనీ, అభ్యర్థుల ఎన్నిక విషయకంగా రుజువర్తన ధర్మబుద్ధి దేశంపట్ల న్యాయమైన భక్తి ముఖ్య లక్షణాలుగా గుర్తించాలనీ ఈ కార్యవర్గం నిర్ణయించింది.

జాయింట్ సాక్ కంపెనీల నుండి ఎన్నికల నిధి వసూలు చేయగూడదని ఈ పార్టీ తీర్మానించింది.

ద్విభాషా బహుభాషా ప్రాంతాల్లో అన్ని భాషలకూ అధికార హోదా కల్పించే విధంగా, భాషా అల్పసంఖ్యాకుల మనశ్శాంతి కలిగే విధంగా రాష్ట్రపతిని అధికారిక ప్రకటన చేయవలసిందిగా భారత ప్రభుత్వం నిశ్చయం చేసుకోవాలని గూడా ఈ పార్టీ కార్యవర్గ తీర్మానం ఉద్దేశించింది.

ప్రభుత్వాధికారులూ, గౌరవ వేతనాలు పొందేవారూ అడంబరం, ధన అధికార దాహాలు తగించుకోవాలని ఈ సమావేశం విజ్ఞప్తి చేసింది.

గ్రామోద్యోగుల జీత భత్యాలు

గ్రామోద్యోగుల జీత భత్యాలను పెంచాలనీ, వారి వారసత్వ హక్కు రక్షణకై కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని సవరించాలనీ వీరు కోరారు.

పౌర ధరల దుకాణాలనూ అన్నిచోటుల్లో ఏర్పరచాలనీ, ధరల అదుపూస్థిరీకరణల ద్వారా జీవితావసర వస్తువులను న్యాయ సమ్మతమైన, సరవమైన ధరలకు ప్రజలకు అందేలా చేయాలనీ, సరకు యితోధికంగా సరఫరా చేయాలనీ, ఈ సమావేశం అభ్యర్థించింది.

విద్యార్థుల సమ్మె

ఉస్మానియా విశ్వ విద్యార్థుల సమ్మెను సానుభూతితో ప్రభుత్వం పరిశీలించాలనీ విశ్వ విద్యాలయం స్వయం నిరేత అనే వంకపెట్టకుండా ఫీజుల హెచ్చింపు సమస్య విషయకంగా ప్రభుత్వం జోక్యం కలిగించుకోవాలని ఈ కార్యవర్గం కోరింది.

జాతీయం చేయబడిన పాఠ్యగ్రంథాల పంపిణీ పురపాలక సంఘాల ద్వారా, సమితుల ద్వారా ఏర్పాటు చేయటం అసమంజసమనీ యీ విధానం జాప్యానికి చిహ్నంగా వున్నదనీ, అనవసరమైన నిబంధనలూ, కంట్రోళ్ళూ లేని క్రొత్త పద్ధతిలో పుస్తకాల పంపకం జరగాలనీ ఈ సమావేశం విజ్ఞప్తి చేసింది.

వృత్తి కళాశాలలో ప్రవేశించే సందర్భంగా నిర్ణాయక సంఘాలను రద్దు చేసినందుకు సన్నిహత్వాన్ని అభినందిస్తూ, యితర కళాశాలల్లో విద్యార్థుల ప్రవేశానికి గూడా యిదే విధానాన్ని అమలు చేయాలనీ, మంత్రుల యిష్టానుసారం కొన్ని స్థానాలూ, షెడ్యూల్డ్, షెడ్యూల్డ్ జాతుల వారికి ప్రత్యేక కోటాయింపులు వగైరా రద్దు జేసి పూర్తిగా తెలివితేటలూ, మేధా కారణంగా విద్యార్థులను కళాశాలల్లో చేర్చుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ కార్యవర్గం మరో తీర్మానాన్ని చేసింది

ప్రతి జిల్లాకూ ఒక ఆయుర్వేద వైద్యాలయం

జిల్లాకొక శుద్ధ ఆయుర్వేద వైద్యాలయం నెలకొల్పాలనీ. ఈ వైద్యాలయాల్లో పనిచేయటానికి వచ్చిన అరతగల ఆయుర్వేద వైద్యులకు కూడా అలోపతి వైద్యులతో సమానపాయా స్థాయీ శల్పించాలని ప్రజాపార్టీ కార్యవర్గం విజ్ఞప్తిచేసింది.

ప్రజాపార్టీ జండా రూపురేఖల మార్పు

ప్రజాపార్టీ జండా రూపురేఖలు మార్చాలనిగూడా ఈ కార్యవర్గం నిశ్చయించింది. పక్క నిష్పత్తిలో జెండా పొడవు వెడల్పులు వుండాలనీ. జండా పైభాగంలో రెండింట మూడువంతులు కేసరివర్ణం, దిగువ భాగమంతా తెల్ల అశుపచ్చవర్ణం ఉండాలని పైభాగంలో పార్టీ చిహ్నం పైన ఉదయభానుని ముద్రించాలనీ ప్రజాపార్టీ కార్యవర్గం నిర్ణయించింది.

రెండు బిల్లులకు శాసనసభ ఆమోదం

(1 వ పేజీ తరువాయి)

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య బిల్లును బలపరుస్తూ ప్రసంగించారు.

శ్రీ కె. యల్. నరసింహారావు చెప్పిన మాటలనే ఉపముఖ్యమంత్రి సవరణను వ్యతిరేకిస్తూ అన్నారు.

శాసన సభ బిల్లును యథాతథంగా ఆమోదించింది. శాసన పరిషత్ పరిశీలనకై ఈ బిల్లు పంపటం జరుగుతుంది.

ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంతీయ) మురికిపేటల నిర్మూలన (భూమి స్వాధీనం) చట్టం, 1956 మ తెలంగాణా ప్రాంతానికి గూడా విస్తరించే మరొక బిల్లును గూడా శాసన సభ నేడు ఆమోదించింది.

చెరకుపన్ను రెమిషన్

హైదరాబాదు, ఆగస్టు 2

రాష్ట్రంలోని వివిధ తక్కెర ఫ్యాక్టరీలు 1958-59 క్రషింగ్ సీజన్‌లో చెరకు పై చెల్లించిన పన్నులోనుంచి 4.1788 రూపాయల 25 నయాపైసలను ఆయా తక్కెర ఫ్యాక్టరీలకు తిరిగి చెల్లించడానికి ప్రభుత్వం ఆదేశించింది.

పాక్ ముస్లింలకై అస్సాంలో అన్వేషణ

షిల్లాంగ్, ఆగస్టు 2

అస్సాంలో ముస్లింలు అధికంగా నివసించే ప్రాంతాలలోని ఓటర్ల జాబితాలు దగ్గరపెట్టుకొని ఇటీవల ఈ భాగాలలోకి వచ్చిన పాక్ ముస్లింలను పట్టివేసే కార్యక్రమాన్ని అస్సాంప్రభుత్వం ప్రారంభించింది.

అక్టోబరులో దక్షిణాఫ్రికా ఎన్నికలు

ప్రెటోరియా, ఆగస్టు 2

దక్షిణ ఆఫ్రికాలో సాధారణ ఎన్నికలు అక్టోబరు మాసంలో జరుగుతాయని ప్రధాని డాక్టర్ హెండ్రిక్ వెర్వోర్డు గతరాత్రి తెలియచేశారు.

అకాలీ కార్యవర్గ సభ

తిరిగి 5వ తేదీకి వాయిదా

అమృతసర్, ఆగస్టు 2

రెండు రోజులపాటు జరిగిన అకాలీ దళ కార్యవర్గం తిరిగి 5 వ సమావేశం జరుపనున్నది. కార్యవర్గ సభ్యులందరూ అత్యవసర పరిషత్తులను చర్చించడానికి అమృతసర్‌లో ఉండాలని తీర్మానించారు.

తణుకులో ఫిలిం సంస్థ

తణుకు, ఆగస్టు 2

తణుకులో "చిత్రపతి ప్రొడక్షన్స్" అను నూతన ఫిలిం సంస్థను నెలకొల్పుటకు శ్రీ యం. హనుమంతరావు సన్నాహాలు చేస్తున్నారు. వీరు నిర్మించే చిత్రంలో అందరూ నూతన నటులే ఉంటారట.

హవాయి విశ్వవిద్యాలయంలో భారతీయ విద్యార్థులు

న్యూఢిల్లీ, ఆగస్టు 2

ఎక్కువమంది హవాయి యూనివర్సిటీలో హెచ్చుగా కనిపించే విదేశ విద్యార్థులు భారతీయులు, దానిలో బోధించబడుతున్న ప్రధాన అనియా భాషను సంస్కృతం. హిందీ అని డాక్టర్ మెరిల్ ఎస్. హైవర్ ఇక్కడ ఇంటర్వ్యూలో అన్నారు. 48 సంవత్సరాల ప్రాయం గల డాక్టర్ హైవర్ హవాయిలో ప్రాక్ పశ్చిమ కేంద్రానికి చెందిన అంతర్జాతీయ కళాశాల డీన్‌గా పని చేస్తున్నారు.

నిజామాబాద్ జిల్లాలో కలరా వ్యాధి

60 మంది మరణించారని శ్రీ పి. వి జి. రాజు వెల్లడి

హైదరాబాదు, ఆగస్టు 2

నిజామాబాద్ జిల్లాలో కలరా వ్యాప్తి చెందుతున్నందున ఆ జిల్లాలో 2 20,000 మందికి కలరా నిరోధక టీకాలను వేయడం జరిగిందని ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ పి. వి జి. రాజు ఒక స్వల్ప వ్యవధి ప్రశ్నకు సమాధానంగా వెల్లడించారు. ఈ స్వల్ప వ్యవధి ప్రశ్న వేసినవారు శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు.

గత మూడు నెలలలోనూ నిజామాబాద్ జిల్లాలో 274 కలరాకేసులు నమోదు అవగా 60 మంది మృత్యువు కలరా వ్యాధితో మరణించారని శ్రీ రాజు పేర్కొన్నారు. 60 మందిలోనూ 27 మంది నిజామాబాద్ నగరంలోనూ 23 మంది తదితర గ్రామాలలోనూ మరణించారని వివరించారు.

మైసూరులో రోడ్డు రవాణా జాతీయకరణ

బెంగళూరు, ఆగస్టు 2

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు ముఖ్య మంత్రి శ్రీ బి. డి. జెట్టి ప్రారంభోత్సవం చేశారు. ఇంతకు ముందు కొన్ని బస్సులను జాతీయం చేసినప్పటికీ కొన్ని సాంకేతిక కారణాల వల్ల అన్ని బస్సులనూ ఇప్పటి వరకూ ప్రభుత్వం జాతీయం చేయలేక పోయింది.

మొత్తం 1700 బస్సులను నడుపుతారని తెలుస్తున్నది.

ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా మంత్రి శ్రీ కె. ఎఫ్. పాటిల్ అధ్యక్షులుగా వ్యవహరిస్తారు.

సేవెళ్ళ విద్యార్థి సంఘం

సేవ

విద్యాప్రమాణంలో దక్షిణాది అగ్రస్థానం

—:(o):—

శ్రీ పతంజలిశాస్త్రి ప్రసంగం

మదరాసు, ఆగస్టు 2

దక్షిణ భారత దేశంలో కంటె ఉత్తర భారతంలో విద్యా ప్రమాణాలు తక్కువగా ఉన్నందు వల్లనే అక్కడి వారు అధిక సంఖ్యలో ఉద్యోగాలు లభ్యమవుతున్నారు. అని భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ పతంజలిశాస్త్రి ఇక్కడ విద్యార్థుల సభలో ఉపన్యసిస్తూ అన్నారు.

ఈ సంఖ్యాధిక్యం వల్ల ప్రభుత్వోద్యోగాలలో దక్షిణాది వారికి ఉత్తరాదివారి పోటి వివరీతంగా ఉన్నదని అంటూ అయినా మెడ్రాస్ విశ్వవిద్యాలయానికి ఉత్తర దేశంలోని ఏ విశ్వ విద్యాలయమూ పోటి రాదన్నారు

దేశంలో అన్ని విద్యాలయాలలో ఒక్కటియి విద్యా ప్రధానం ఉండేటటు రూపొందించడం ఉచితమని శ్రీ శాస్త్రి సలహా ఇచ్చారు.

తాండూరులో వనమహోత్సవం

హైదరాబాద్ ఆగస్టు 1

తాండూరులో గత నెల 28న పంచాయితి సమితి కార్యాలయంలో వనమహోత్సవం జరిగింది సమితి అధ్యక్షుడు శ్రీ మాణిక్యరావు ఒక చెట్టును నాటారు మొత్తం 30 ఏండ్ల చెట్టును నాటారు ఈ సందర్భంలో తేనీటివిందుకూడా జరిగింది

తాలూకాలోని వివిధగ్రామాలలో వర్షంచుట్టలంతా ఇదేవిధంగా చెట్లను నాటారు.

ధరలు

[కొత్తూరు సితమ్మగుప్త]

ఫోన్ (4255)

బుధవారం 2-8-1961

100 కిలో గ్రాముల తూకంలో

సన్నబియ్యం	67-00	78.00
ముతక బి.	57.00	58 00
అక్కుళ్ళు	57.50	61-50
19 నెంబరు బి.	58.00	62.00
కొబ్బరి బి	—	—
24 నెం బి.	65.00	67 00
యస్.కె.కె బి.	63.00	65.00
పసుపు బి.	60.00	61.00
డి బి.	62-00	63.00
కె 12 బి.	61.00	62.00
తెల్ల తొన్నలు	38.00	41.00
నల్ల తొన్నలు	35.00	37 50
పచ్చ తొ.	33 00	34 50
పసుపు	117.00	120 00
కందులు	42.00	45 00
ఎర్ర కందులు	37.00	38 50
పెసలు	50.00	55 00
మినుములు	56 00	59 00
పెసరగలు	44 00	48 00
ఉలవలు	34.50	35.00
బెలం	28 00	38 00
మిర్చి	87.00	125 00
చింతపండు	60.00	70 00
ఉలిగడ	24 50	30 50
గోధుమ	58 50	62 00
మక్క గోధుమ	60 00	63.00
శనగలు	50.00	54.00
మద్దులు	135.00	155 00
ఇలాచివలుకు	82 00	90.00
.. పెద్ది	121 00	122 00
అముదాలు	64 00	67.50
పత్తిగింజలు	33.00	37.00
నూని 10 కిగ్రా	22 25	—
పెద కందిపప్పు	59 00	61.00
చిన్నకందిపప్పు	54 00	55.00
మినప పప్పు	74 00	76 00
పెసరపప్పు	72.00	74 00
పెసర పప్పు	48 00	54 00
శెనగపప్పు	52.00	58 00
అంకపప్పు	40 00	48 00
దనియాలు	82 00	92 00
ఇలాచికాయ	—	—

దేవుడి భీమయ్య నారాయణ

వెండి బంగారం నగలవర్తకులు

సిలింబర్ బజార్

(ఫోన్ 5260)

తేలుపు బంగారం	140-75
కిసాన్ మార్కు బిళ్ళ	141 00
వెండి వెండ తులాలకు	232-00
.. తు 1 కి	2.36
నవరసు	93.50

బొంబాయి మార్కెటు

బొంబాయి ఆగస్టు 2

ఖలియస్	
వెండి రేటి	201 20
వాయిదా	202 30
బంగారం రేటి	120 60
వాయిదా	120 70
నవరస్	94 00
(ప్రతి రేటి క్వింటల్ ధర)	
బెంగాల్ దేశీయ	229.00 263 00
ధోలేరా	213 00 219 00
జరిలా	229 00 256 9
విజయ్‌బోవ్	259-00 298.00
విదేశీ	
కార్నాక్	1600 00 2100 00
సూడాన్	1350 00 1900-00
నూనెగింజలు (వాయిదా)	
అముదాలు (పె)	170 12
(మా)	171 75
అవిశె (పె)	89 75
ప్రతి గింజలు (పె)	96 25
నూని గింజలు (రేటి)	
పెరుపెనగ పెదవి	51 25
.. (నిజాం)	52 75
కోరమాండల్	54 00
అవిశె (పెదవి)	89 00
(చిన్నవి)	87-25
అముదాలు (మద్రాసు)	84 25
(పెదవి)	83 12
వేరుశనగ నూనె (రేటి)	21 90
అంకపినూనె (రేటి)	17 90
అముదం మొదటి పట్టు	15 90
రెండవ రకం	15.30
కొబ్బరి నూనె	24 62
కర్పూరం (రేటి)	21 50
లవంగాలు (..)	375 00
మిరియాలు (..)	223 00
పాదరసం (..)	2500 00
రాగి (తుక్కు)	220-00
సీసం	73 00
తుత్తునాగం	160 00
తగరం	168-00
150 డి ఇటలీ	18-73
120 డి ..	18 73
150 డి జపాను	19 84
120 డి జపాన్	20 66

ఓడి పోయిన నియోజక వర్గాలలో కాంగ్రెసు అభ్యర్థులు

ఆగస్టు 26 కు తుది నిర్ణయం

న్యూఢిల్లీ ఆగస్టు 2

గత ఎన్నికలలో కాంగ్రెసు ఓడి పోయిన నియోజక వర్గాలలో కాంగ్రెసు అభ్యర్థులను నిర్ణయించేదుకు నిడిక్కడ సమావేశమైన కేంద్ర ఎన్నికల సంఘ సమావేశం ఆగస్టు 26 తేదికి వాయిదా పడింది.

ఈ వేళటి సమావేశంలో ఎన్నికల సంఘంలోని సభ్యులు వచ్చులు కొందరు పాల్గొన లేకపోవటం అన్ని రాష్ట్రాలనుంచి అభ్యర్థుల జాబితాలు శిఫారసులు చేతికి అందక పోవటము యీ వాయిదాకు కారణం.

ఐతే ఇంత మాత్రాన అభ్యర్థుల నిర్ణయ కార్యక్రమంలో మార్పు మాత్రం వుండదని మొదలో నిర్ణయించినటు యీ నెలాఖరులోగానే రాష్ట్ర సంఘాల శిఫారసులు కేంద్రానికి చేరాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది.

సహకార అర్బన్ బ్యాంకు ఎన్నికలు

పొన్నూరు ఆగస్టు 1

పొన్నూరు నిడుబ్రోలు కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు సర్వ సభ్య సమావేశము గత బుధవారం సహకార పేల్సు సొసైటి ఆవరణంలో జరిగినది నూతన పాలక వర్గం యెన్నుకో బడినది డైరెక్టర్లు శ్రీయుతులు అలపాటి సుబ్బారావు అధరపూరపు శ్రీనివాసరావు జి ఎ సాంబసివరావు కొండముది శ్రీరామచంద్రయ్య రామినేని అంకమ్మ, బండారు రామమూర్తి అలపాటి రంగారావుగారు (మ వి)

తెలంగాణాలో మిగిలిన మునిసిపల్ ఎన్నికలు

—:(o):—

అక్టోబరు ఆఖరుకు పూర్తికాగలవని మంత్రి వెల్లడి

హైదరాబాదు, ఆగస్టు 2

తెలంగాణాలోని 59 పురపాలక సంఘాల ఎన్నికలు అక్టోబరు మాసాంతానికి పూర్తికాగలవని నేడు శాసనసభలో శ్రీ రాజేశ్వరరావు గారి ప్రశ్నకు జవాబిస్తూ మంత్రి శ్రీ యం. నరసింగరావు వెల్లడించారు.

1956 మునిసిపాలిటీ చటం ప్రకారం జరుగవలసిన పునర్వవస్థీకరణం కారణంగానే ఈ ఆలస్యం జరిగిందనీ. ఈ మిసాంతానికి ఎన్నికలు పూర్తికాగలవనీ, అక్టోబరులో అంతటా ఒకేసారి ఎన్నికలు పూర్తిఅవుతాయనీ మంత్రి వివరించారు

కాంగ్రెసు అభ్యర్థులుగా ఐ.యన్ టి.యు.సి. కార్యకర్తలు

ఏడుగురిని నియమించాలని సూచన

గుంటూరు ఆగస్టు 2

జులై 30 న భారత జాతీయ ట్రేడు యూనియను కాంగ్రెసు అంధ్రశాఖ ఎన్నికల సంఘం సమావేశము జరిగింది జాతీయ ట్రేడు యూనియను కార్యకర్తలనందరినూ దృష్టిలో నుంచుకొని సుదీర్ఘమైన చర్చలనంతరం యీ సంగతి దిగువ కార్యకర్తలను శాసన సభకు పోటి చేయుటకు కాంగ్రెసు టికెట్టుకు అభ్యర్థులుగా దరఖాస్తు చేయవలసిందిగా నిర్ణయించింది

శ్రీ వేదుల జగన్నాథరావు, గజపతి నగరం తక్క భీమునిపటనం వి వి సుబ్బారావు అనపర్తి కె హనుమంతప్ప అద్దోని శ్రీ పి మన వాళి య్యనాయుడు ఇణితి, టి రంగారెడ్డి గుంటూరు కొప్పల సత్యనారాయణ ఏలూరు లేక పోలవరం. మిట్టూరు సోమసుందరం రాజమండ్రి.

అవనిగడ్డ ఆగస్టు 2

ఈ నియోజకవర్గంనుండి శాసన సభకు పోటి చేయవలసిందిగా దివి తాలూకా కాంగ్రెసు సంఘంవారు శ్రీ యం. వి. కృష్ణారావును కోరారు

Printed by K. R Pattabhiram B.A at the "Deccan Chronicle Press 36 Sarojini Devi Road Secunderabad and published by K. R Nandagopal I.M.E.E. for the Proprietors "Andhra Bhoomi" Editor: P Nageshwara Rao

మహబూబాబాద్ సమితికి పెందిన కామేపల్లి గ్రామంలో గత 22న తేదీన బుజ్జానాయక్ తండి (లంబాడీ కాలనీ)కి వ్యవసాయ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ప్రారంభోత్సవం జరిపారు.

సైనిక తత్వవాదులకు రష్యా ప్రధాని హెచ్చరిక

—:(o):—

కమ్యూనిస్టు కూటమి అభేద్యమని వివరణ

మాస్కో, ఆగస్టు 2

మీ తలపొగరు అణచే శక్తి మాకు ఉన్నదని మరచిపోక, మంచిగా మసలు కోవలసిందిగా పాశ్చాత్య సైనికోద్యోగులను సోవియట్ ప్రధాని నికితా కృష్చేవ్ నిన్నటి దినం హెచ్చరించారు.

రుమేనియా ప్రధానితో రాజకీయ చర్చలు ప్రారంభించే సందర్భంగా యేర్పాటు చేసిన విందులో ప్రసంగిస్తూ సోవియట్ ప్రధాని పైవిధంగా హెచ్చరించారు.

సామ్రాజ్య వాదుల దురాక్రమణాశలకు కమ్యూనిస్టు కూటమి ఒక పెద ప్రతిబంధకంగా ఉన్నది. అందువల వారంతా కమ్యూనిస్టు కూటమిలో విభేదాలు రావాలని కండు కాయలు కాచేటు చూస్తూ కూచుంటారు "కాని కమ్యూనిస్టు దేశాల ప్రజలను నిర్విఘ్నార్థము పట్టించటం వారి తరంగాదు" అన్నారు 'దళితజాతుల సప్తాహం' అంటూ ఇటీవల అమెరికా కార్చిన మొసలి కన్నీటితో ప్రపంచాన్ని. చరిత్ర గమనాన్ని మార్చటం సంభవం కాదని వారు హెచ్చరించారు

విజయవాడ వర్తక గుమాస్తా సంఘం

తృతీయ వార్షికోత్సవం

విజయవాడ ఆగస్టు 2

శ్రీ పాటూరి గోపాలకృష్ణయ్య అధ్యక్షతన సానిక వర్తక గుమాస్తాల సంఘ తృతీయ వార్షిక మహాసభ కాత్ మర్చంట్స్ అసోసియేషన్ జూబిలీ హాలులో జరిగింది. ఈ సమావేశానికి రాజమండ్రి న్యాయవాది శ్రీ వి ఎల్ ఎన్ వెంకట్రామయ్య ప్రారంభోత్సవం చేశారు

సమావేశంలో శ్రీ యుతులు బాయన అప్పారావు తలపోయి వెంకటేశ్వర్లు. కొత్తూరు రాధాకృష్ణమూర్తి కాకరపర్తి సుబ్బారావు, గుడివాడ రామారావు భాస్కరుని వరప్రసాదరావులు ప్రసంగించారు.

శ్రీ సంబూరి మురహరిరావు వార్షిక నివేదిక చదివారు.

వరంగల్లు జిల్లాలో 9 స్థానాలకు జనసంఘంపోటీ

వరంగల్లు ఆగస్టు 2

ఓరుగల్లుజిల్లా జనసంఘ కార్యవర్గం ఇటీవల. డా. చొలేటిరామశర్మ అధ్యక్షతను సమావేశమై యీ తీర్మానాలు చేసింది.

ఓరుగలుజిల్లాలో 9 అసెంబ్లీ స్థానాలకూ 1 పార్లమెంట్ సానానికి పోటి చేయుటకు, అభ్యర్థుల పరిశీలనకై ఆగస్టు 8 నుండి 12 వరకు ఓరుగల్లుజిల్లాలో పర్యటించుటకు వచ్చుచున్న ప్రాంత సంఘటనా కార్యదర్శి శ్రీ గోపాలరావు తాకూర్‌తో కలిసి అభ్యర్థులను నిర్ణయించుటకు జిల్లాసంఘటనాకార్యదర్శి శ్రీ యల్ యస్ రాజు జిల్లా అధ్యక్షులు శ్రీ రామశర్మ మరియు జిల్లాకార్యదర్శి శ్రీ వెంకట్రామ నర్సయ్యలతో ఒక ఎన్నికల సంఘం నియమించారు.

కృష్ణలంకకు రక్షణ చర్యలు

శ్రీ మలెల విజ్ఞప్తి

విజయవాడ ఆగస్టు 2

దినదిన ప్రవర్ధమాన మగుచున్న విజయవాడలోని బీదప్రజలు కృష్ణవట్టుననేయున్న లంకలోయున్న సలమును చౌకధరలకు కొనుక్కొని గృహనిర్మాణములు ప్రారంభించినారు. క్రమక్రమముగా పద్ధతుగతి ప్రజలు ధనవంతులు. కృష్ణలంకలో పక్కాయిండ్లు డాబాలు మేడలు కట్టుకొనుట ప్రారంభించినారు కృష్ణలంకలో గృహనిర్మాణము 1953 లో ప్రారంభమై యీనాడు ఒక పెద పేటగా తయారైనది ఈ నీరు కృష్ణలంకలో 3000 పక్కాయిండ్ల 40 వేల జనాభా ఉన్నది.

కృష్ణలంక పేదప్రాంతమని మున్సిపాలిటీవారు భవననిర్మాణమునకు అనుమతి ఇవ్వలేదు. యిచ్చుట లేదు. కాని 1935 నుంచీ మున్సిపాలిటీ యిండ్లపన్నులు ఆస్తిపన్నులు వృత్తి పన్నులు. వసూలు చేస్తూనే ఉన్నారు. కృష్ణలంక ప్రజలు సాలీనా మున్సిపాలిటికి 75 వేల రూపాయిల పన్నులు చెల్లించుచున్నారు. మున్సిపాలిటీవారు వీధులలో ఎలక్ట్రిక్ లైట్లు వేయించారు. ఇందుకు కరెంటు ఇచ్చారు. పాకీదొడ్లు శుభ్రం చేయిస్తున్నారు. కాని రోడుప్రక్కాని చేయించలేదు. ఈనీరు కృష్ణలంకలోని ప్రజల అస్తి 1 కోటి రూపాయలకు మించి యుంటుందని అంచనా.

పట్టణములో ఒక భాగమైన కృష్ణలంక పట్ల ఉపేక్ష వహించుట మున్సిపాలిటికి గాని ప్రభుత్వము వారికి గాని న్యాయముకాదు. ఇప్పటి కృష్ణలంకను బాళీచేయించే ప్రయత్నం పాడంకాని పని. న్యాయశాస్త్రరీత్యా కూడా కృష్ణలంక ప్రజలు తమ ఉనికిని స్థిరపరచుకున్నారు.

కృష్ణలంక ప్రజలేర్పరచుకొన్న వెల్ ఫేరు కమిటీవారు దీక్షతోపనిచేసి ప్రభుత్వదృష్టికి తీసుకొనివెళి సత్వరమే కట్టడ నిర్మాణమునకు, రివిట్‌మెంటు కార్యక్రమమునకు ప్రారంభమగు కృషినిసాగించవలెననికోరుచూ మున్సిపల్ స్పెషల్ ఆఫీసరుని ప్రభుత్వము యిందు విషయమై శ్రద్ధ వహించవలెనని విజ్ఞప్తి చేస్తున్నారు.

తాడేపల్లిగూడెం ఆగస్టు 2

రాజకీయ బాధితులకు భూములు దఖలు పరచటం ఇంకా పూర్తికానట్లు తెలుస్తున్నది.

సైనికోద్యోగులపట్ల అమర్యాద ప్రవర్తన

—:(o):—

న్యాయసంఘ ప్రారంభోత్సవ ఉదంతంపై విచారణ: ఆర్థికమంత్రి హామీ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 2

రాష్ట్ర న్యాయసంఘ ప్రారంభోత్సవం సందర్భంగా నిన్న విధానసభ సభ్యులపట్ల చూపిన అగౌరవానికి తానే తీవ్రంగా చింతిస్తున్నానని న్యాయశాఖ అర్థిశాఖల మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు విధాన సభలో ప్రకటిస్తూ దర్యాప్తు జరిపించి బాధ్యులైన అధికారి వివరణచెప్పేలా చేయిస్తామని తెలియ జేశారు.

విధానసభ సభ్యుల హక్కులను రక్షించడానికి చర్యలను తీసుకోమని సభాపతిని ప్రతిపక్షం ఉపనాయకుడు శ్రీ జి. ఎల్లమందారెడ్డి నిన్న కోరారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇలా అన్నారు మంత్రులకు, న్యాయమూర్తులకు సభాపతికి మొదటి వరుస కుర్చీలను ప్రత్యేకించమని మాత్రమే తాను ఆదేశించానని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు తదితర కుర్చీలను ఎవరికోసమూ ప్రత్యేకించలేదనీ సభ్యులు ఏ మారంగుండానైనా సమావేశ స్థలిలోకి ప్రవేశించడానికి వీలున్నదనీ ఆయన అన్నారు ప్రారంభోత్సవం జరిగిన "జుబిలీహాల్"లో 500 మంది కూర్చొనడానికి మాత్రమే చోటు వున్నదని 700 మందికి ఆహ్వానాలను పంపించి వున్నందున అదనంగా కుర్చీలను తెచ్చి బయట పబ్లిక్‌బయళ్ళలో సిద్ధంగావుంచడం జరిగిందనీ అన్నారు. వాతావరణం సరిగా లేనందున ప్రారంభోత్సవాన్ని జుబిలీహాల్ లోపలనే జరిపారు.

మొదటి నాలుగు వరుసల కుర్చీలను కేటాయించాగానీ, ఆ కుర్చీలలో పభుత్వోద్యోగులు బైఠాయించడంతో చోటులేక ఉపసభాపతి కూడా ప్రధాన కార్యదర్శి వెనుకవున్న కుర్చీలో కూర్చొనవలసి వచ్చిందని ఆంగ్లో ఇండియన్ సభ్యుడు శ్రీ జి. టి. ఫెర్నాండెజ్ అన్నారు.

తమపట్ల అధికారులు చూపిన అలక్ష్యానికి తన పార్టీసభ్యులు అక్కడికక్కడే అప్పటికప్పుడే నిరసన తెలిపివుండేవారనీ ఉత్సవాన్ని భంగపర్చే అభిలాష లేకపోవడం వలననే వారలా చేయలేదనీ ప్రతిపక్షం నాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య అన్నారు.

అగౌరవానికి లోనయినా ఉదాత్తంగా వ్యవహరించినందుకు ప్రతిపక్ష సభ్యులను సభాపతి అభినందించారు. ఇటువంటిది మరోసారి జరుగకుండా ప్రభుత్వం జాగరూకత వహించాలని ఆయన అన్నారు.

కలకత్తాలో పాఠశాలపై దాడి

22 మంది అరెస్టు

కలకత్తా ఆగస్టు 2

ఉత్తర కలకత్తాలోని హిందీ ఉన్నత పాఠశాలపై దాడిచేసి ఒక ఉపాధ్యాయుని రెండస్తుల మేడమీద నుంచి కిందకు త్రోశారు. ఈ సందర్భంలో అరెస్టు చేసి 22 మందిని న్యాయమూర్తి ఎద హాజరు పరిచారు

నిన్న ఉదయం సుమారు గం. 5-30నిలకు 30 మంది ఈపాఠశాల సింహ ద్వారాన్ని బద్దలు కొట్టి లోపలికి ప్రవేశించి నాకరమా, ఉపాధ్యాయులమా కొట్టారట ఒక ఉపాధ్యాయుని పటుకొని రెండు అంతస్తుల పాఠశాల భవనం మీద నుంచి క్రిందకు త్రోసివేశారు. స్పృహతప్పి పోవటంవల్ల ఆయన మరణ వాఙ్మూలం ఇవ్వలేక పోయాడు.

ఈ సంఘటన కారణంగా ఇతర పాఠశాల విద్యార్థులతో కలసి ఈ పాఠశాల విద్యార్థులు నిమ్మె జరిపి పుర వీధులలో ఊరేగింపు జరిపారు విద్యార్థులలో 7 గుర్తు పోలీసులు అరెస్టు చేశారు.

ప్రతికుటుంబంలోను ఇద్దరు శ్రామికులు

న్యూఢిల్లీ, ఆగస్టు 2

ఐదుగురు సభ్యులుగల ప్రతి కుటుంబంలో నించి ఇద్దరు వారి శ్రామిక రంగంలో ప్రవేశించాలని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ మహాభాయిపా నిన్నయిక్కడ సూచించారు. తృతీయ ప్రణాళిక కాలంలో 500 పారిశ్రామిక వాడలు నెల కొల్పనున్నటు గూడా వారు అసభలో వెలడించారు.

జాయింట్ స్టాక్ కంపెనీగా గూడూరు ప్రభుత్వఫ్యాక్టరీలు

—:(o):—

విధానసభలో ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాదు ఆగస్టు 1

గూడూరులో నిప్రభుత్వ పింగాణీ ఫ్యాక్టరీ, గాజుపలకల ఫ్యాక్టరీ నిలిపి. ఒకే పబ్లిక్ జాయింట్ స్టాక్‌కంపెనిగా రూపొందించుటకు ప్రభుత్వం నిశ్చయించిందని విధానసభలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ప్రకటించారు.

శ్రీ కాశిరెడ్డి ప్రశ్నకు జవాబు చెబుతూ యిలా మార్చుటమే అనేక విధాల ప్రయోజనకరమనీ ముఖ్యంగా ఇతరత్రా రుణాలు ఆర్థిక పరపతి. సౌకర్యాలు పొందడానికి వీలుగా యీ మార్పు ఉదేశింపబడిందనీ వారు తెల్పారు.

విద్యాసంస్థలపై పరిషత్తుల పెత్తనం

ప్రయోజన రహితమని జనసంఘ తీర్మానం

వరంగల్లు ఆగస్టు 2

అధికార వికేంద్రీకరణ పేరుతో సమితులకు జిల్లా పరిషత్‌లకు ఒప్పగించ బడిన విద్యా సంస్థలలో విద్యాభివృద్ధి కన్నా రాజకీయాలే ప్రముఖ పాత్రవహిస్తూ విద్యాసాయి దిగజారుతుందనీ ఉపాధ్యాయులు కడగండ్ల పాలవుతున్నారనీ. మొన్నటి మార్చి పరీక్ష ఫలితములే యిందుకు నిదర్శనమనీ ప్రమాదాన్ని గుర్తించి పాఠశాలలో నిర్వహణా బాధ్యతను తిరిగి ప్రభుత్వం వారే స్వీకరించాలనీ నగర జనసంఘ కార్యవర్గం తీర్మానించింది

అధికోత్పత్తి సాధనకు రాజ్యకళాశాలు

లక్నో, ఆగస్టు 2

జలాన్‌జిల్లా "ప్రధాన్"ల ప్రసిద్ధులు 18 మందికి గత శనివారతి నాడురాజ్యకళాశాలను(రజతపాత్రలు బహూకరించారు. కేంద్రప్రభుత్వం తరపున ఈ పాత్రలను జిల్లాన్యాయాధికారి బహూకరించారు.

గతమూడు సంవత్సరాల కంటె ఈ ఏడు సరావరిన అహారోత్పత్తి 47.9 శాతం అధికంగా సాగింది. ప్రభుత్వం 15 శాతాన్ని మాత్రమే నిరీక్షించింది పాత్రల బహూకరణోత్సవానికి ముందు సదస్సు జరిగింది. ఆహార పదార్థాలను అధికంగా ఉత్పత్తి చేయాలని గ్రామసభలు ప్రతిన బూనాయి.

కేరళపట్ల కేంద్రం విచక్షణ

శ్రీ ఎ. కె గోపాలన్ వివరణ

కొట్టాయం, ఆగస్టు 1

పారిశ్రామికాభివృద్ధి విషయంలో కేరళకు జరుగుతున్న అన్యాయాన్ని గురించి కేరళపట కేంద్రం చూపుతున్న విచక్షణను గురించి కాంగ్రెస్ తన అసమ్మతిని ప్రకటించే పక్షంలో కాంగ్రెస్‌తో చేతులు కలపడానికి సిదంగా ఉన్నామని లోక్‌సభలోని కమ్యూనిస్టువర నాయకుడు శ్రీ కె గోపాలన్ అన్నారు.

రెండవ ప్రణాళికలో మాదిరిగానే మూడవప్రణాళికలో కూడా కేరళపై శీతకన్ను చేశారని ఆయన అన్నారు.

భారీ విద్యుత్ పరికరాల కర్మాగారం. మత్స్య శిక్షణ సంస్థ ఇవ్వబడు కేరళకు లభించకుండా పోయాయి కాబట్టి. అన్ని పక్షాలు కలిసి యీ విచక్షణ పట్ల నిరసన తెలియచేయాలన్నారు శ్రీ గోపాలన్.

విదేశీమారక ద్రవ్యం కొరత కారణంగా కొచ్చిన్ రేవులో పని సాగటం లేదనేది కేవలం సాకు మాత్రమే నన్నారు కేరళలో వండే వాణిజ్య పంటలవల్లనే కేరళకు ఏటా 50 కోట్ల మాపాయల విదేశీపనం లభిస్తున్నది.

వనపర్తిలో వర్షాలబీభత్సం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

వనపర్తి ఆగస్టు 1

వనపర్తి తాలూకాలో జులై 21 నుంచీ కుంభవృష్టి కురిసింది. ఆ ప్రాంతంలో అసినప్పటం వివరీతంగా సంభవించింది. రవాణా స్తంభించిపోయింది.

పటణంమధ్యగా ప్రవహించే వర్షపునీరు పొంగి వనపర్తిని జలమయంచేసి వేసింది. వరదుపైన వున్న వంతెన తీర ప్రాంతంలో ఒక దేవాలయం కూలిపోయాయి, అనేక గుడిశెలు కూడా ధ్వంసమై పోయాయి. హైదరాబాదు జిడ్చర్ల రహదారికి వనపర్తి వద్ద మైలుపొడుగున గండి పడింది. ఆ రహదారిపైన బస్సుల రాకపోకలు సంభవించిపోయాయి.

ఇండ్ల వేలం అమ్మకం

హనుమకొండ (వరంగల్) లో వెయ్యి స్తంభాల గుడికి సమీపంలో ఉన్న 7/905.909 నెంబరు గల రెండు ఇండ్లు ఆదివారం 6.8.1961 తేదీన మ॥ 4 గంటలకు వేలం వేయబడును. ఎసేట్ అక్షనీర్స్, ఫోన్ 34969

(సి. ఏ-2107)

లలిత కళాసమితి

(ఫిల్‌ఖానా - హైదరాబాద్)

ప్రారంభోత్సవ సందర్భంగా, 1961 ఆగస్టు 6వ తేదీ ఆదివారంనాడు సాయంత్రం 6.30 గంటలకు

తెలుగు, తమిళ నిత్య నేపథ్య గాయకులు. సంగీత దర్శకులు

శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు

వారి బృందంచే

సరోజినీదేవి హాల్ రామ్‌కోటి, హైదరాబాద్‌లో

పాట కచ్చేరి జరుపబడును

రేట్లు : రు. 5.00, 3.00.

: వివరములకు :

(1) కబళవాయి సత్యనారాయణన్స్ జ్యూయలర్స్, సుల్తాన్‌బజార్ హైదరాబాద్

(2) ఆనంద్‌భవన్, కింగ్స్‌వే, సికిందరాబాద్

రైతులు చెల్లించే భూమిశిస్తుకు తాలూకా ఆఫీసు రశీదులు

హైదరాబాదు, ఆగస్టు 2

చెల్లించిన భూమిశిస్తుల మొత్తాలకు రైతులకు తాలూకా కేంద్ర కార్యాలయం ముద్రవున్న రశీదులను జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఉప ముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి, శ్రీ కాశిరెడ్డి ప్రశ్నకు సమాధానంగా విధానసభలో ప్రకటించారు.

విద్య: ప్రధాని నిర్వచనం

న్యూఢిల్లీ ఆగస్టు 2

సక్రమంగా నడిపించే విద్యనే స్వీకరించాలి కాని ఇతరులకు మారనిరేశం చేసే విధానాలను అనుసరించరాదని భారత ప్రధాని ఇక్కడ ప్రపంచ ఉపాధ్యాయ సమాఖ్యలో ఉపన్యసిస్తూ అన్నారు.

ఎంతో చదువుకున్న వారు సేతంతమ కంటె తక్కువ వారి మీద బాధ్యతలు త్రోసి వుచ్చుతూ ఎదుటి వారి కష్టసుఖాలను గమనించకుండా తమ మనస్సులను సంకుచితం చేసుకుంటున్నారు, కాని విద్య మానవుని మనోనేత్రాన్ని తెరవి వసుధ ఇంగితాన్ని గ్రహింపజేయగలిగి ఉండాలి. అని బోధించారు.

సెస్సు పన్ను అవుతుందా?

న్యాయశాఖ పరిశీలించాలని సభాపతి సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 2

సెస్సు పన్ను అవుతుందా సానిక సంస్థలతరపున ప్రభుత్వం విధించిన సుంకాన్ని లేదా ప్రభుత్వమే విధించిన సుంకాలను ద్రవ్య సంబంధమైన బిలులో చేర్చి వచ్చునా లేదా అన్న అంశాన్ని న్యాయశాఖ చేత పరిశీలింప చేయాలని న్యాయశాఖా మంత్రికి సభాపతి సూచించారు.

ఈ అంశంపై తానింతకు ముందిచ్చిన రూలింగ్ తనకు సంతృప్తి కలిగించలేదని ఇటువంటి ప్రశ్నలకు నిర్దిష్టమైన సమాధానాలు లభిస్తే ముందు ముందు తగురీతిగా ప్రవర్తించడం సాధ్యమవుతుందని సభాపతి శ్రీ కాళేశ్వరరావు అన్నారు.

ఆంధ్ర ప్రదేశ్ జిలా బోర్డుల, పంచాయితుల (సవరణ) చటంపై నిన్న మొన్న విధాన సభలో చర్చలు జరిగాయి. ఈ చట్టం ద్రవ్య సంబంధమైన బిల్లు అవుతుందా లేదా అన్న అంశంపై వాదోపవాదాలు జరిగాయి. ఆ దిడబ్బు బిలే అవుతుందని అందువలన ప్రాంతీయ సంఘానికి సమర్పించని వలసిన అవసరం లేదనీ ఇంతకు ముందు సభాపతి రూలింగ్ ఇచ్చారు. ఈ బిలు ప్రకారం చేసిన సవరణలను రాష్ట్ర ప్రభుత్వ సమీకృతనిధిలో వెయ్యడానికి వీలుపడదని నిన్న ఒకరు అనడంతో ఆ రూలింగ్‌ను మార్చుకోవలసి వచ్చింది.

తృతీయ ప్రణాళికలో మలేరియా నివారణ

డాక్టరు రేప్ కటన

నెల్లూరు, ఆగస్టు 2

మలేరియా వ్యాధిని 1966 కల్లా నివారించ వచ్చిన జాతీయ మలేరియా నిర్మూలన పథక డైరెక్టరు ఎ. పి. రే అన్నారు.

వీరు నెల్లూరు జిల్లాలో కొన్ని గ్రామాలను సందర్శించారు. వీరితోటు ప్రాంతీయ డిప్యూటి డైరెక్టరు డాక్టరు వి. సోమసుందరరావు; ప్రజారోగ్యశాఖ ప్రాంతీయ అసిస్టెంటు డైరెక్టరు డాక్టరు ఆర్. డి సామ్యూల్. ప్రాంతీయ డిప్యూటి డైరెక్టరు డాక్టరు యు బి శర్మ ఆరోగ్య అధికారి డాక్టరు విజయరామచలు ఈ పర్యటనలో పాల్గొన్నారు

దేశంలో మొతం 390 మలేరియా నివారణ కేంద్రాలు ఉన్నాయనీ. అందులో 33 కేంద్రాలు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయనీ. ఒక్కొక్క కేంద్రానికి సుమారు రు. 4 నుంచీ 5 లక్షల వరకూ వ్యయమవుతున్నదనీ. ఈ కార్యక్రమం పూర్తయే టప్పటికి మొతం సుమారు 1 లక్ష 50 వేల మంది పని చేస్తున్నారనీ వీరు తెలిపారు.

న్యూఢిల్లీ ఆగస్టు, 1

కీ. శే ఆచార్య పి. సి. రే శతజయంతి సందర్భంగా, ఆయన స్మారకార్థం 1961 ఆగస్టు 2 వ తేదీన జారీచేసి ప్రత్యేక తపాలా బిళ్ళపై దేశంలో వివిధ ప్రాంతాలలో 17 కేంద్రాలలో ప్రత్యేక తాలినాటి ముద్రలు వేస్తారు.